జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :239 పేజీలు 8 వెల : 5 గురువారం 15 మే 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజి |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# మూడు నెలల్లోగా ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థ

## భవిష్యత్తులో ప్రభుత్వ ఆదాయం పెరిగేందుకు గత 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు


**సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదాయార్జన శాఖలను ఆదేశించారు.**

**ఆదాయం పెంపునకు 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు**

**అంతర్జాతీయంగా ఎర్రచందనం విక్రయాలపై కమిటీ**

**ఆదాయార్జన శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు**

అమరావతి: భవిష్యత్తులో ప్రభుత్వ ఆదాయం పెరిగేందుకు గత 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదాయార్జన శాఖలను ఆదేశించారు. ఇందుకు ఎలక్ట్రానిక్స్, ఐటీ సేవలను విస్తృతంగా ఉపయోగించుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖకు ఏఐ బృందం తప్పకుండా ఉండాలన్నారు. పన్ను చెల్లింపుదారులకు ఏఐ టూల్ ద్వారా సేవలందించేలా 3 నెలల్లోగా ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. 'బంగారం అత్యధికంగా కొంటున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందున్నప్పటికీ.. పన్ను ఆదాయం ఆ స్థాయిలో ఎందుకు లేదో అధికారులు దృష్టి పెట్టాలి. కర్ణాటక, తమిళనాడుల్లో రవాణా శాఖ ఆదాయం పెరుగుతుంటే, రాష్ట్రంలో ఎందుకు తక్కువగా వస్తుందో పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలి. నెలవారీ లక్ష్యాలు అధిగమించేలా ఆదాయార్జన శాఖలు ప్రయత్నించాలి. పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం అక్రమంగా తెచ్చి రాష్ట్రంలో విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో మద్యం విక్రయాలు పారదర్శకంగా జరిగేలా సరఫరా దగ్గర నుంచి అమ్మకాల వరకు రియల్ టైమ్‌లో ట్రాక్ చేయాలి. రాబడి పెంచుకునే మార్గాలను అన్వేషించాలి. కేంద్ర సాయం, అప్పులు ప్రాథమిక దశలో నిలబడేందుకే ఉపయోగపడతాయి. ఒకటి, రెండు శాఖలు ఏడాది కాలంలో అనుకున్నంత పురోగతి సాధించలేదు. రూ.వేల కోట్ల విలువైన ఎర్రచందనం రాష్ట్రానికి మాత్రమే సొంతం. రాష్ట్రంలో ఎన్ని టన్నుల ఎర్రచందనం నిల్వలు ఉన్నాయి, వాటి విలువ ఎంతన్నది లెక్కించి, అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేందుకు కమిటీ ఏర్పాటు చేయాలి' అని సీఎం ఆదేశించారు. రూ.1.34 లక్షల కోట్ల రాబడి లక్ష్యంవాణిజ్య పన్నులు, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, గనులు, అటవీ.. ఇలా అన్ని రకాల ఆదాయాలు కలిపి 2025-26 సంవత్సరానికి రాష్ట్ర సొంత ఆదాయం రూ.1,34,208 కోట్లు ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. ఇది గత ఏడాది కంటే 29% ఎక్కువన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి మే 11 వరకు వాణిజ్య పన్నులు, అటవీ శాఖల ఆదాయంలో తగ్గుదల ఉందని, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో రాబడి పెరిగిందని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం మే 11 వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.12,717 కోట్లు మాత్రమే ఆదాయం వచ్చిందని వివరించారు. 2024-25లో ఇదే కాలానికి కేంద్రం నుంచి వచ్చిన రూ.17,170 కోట్ల కంటే ఇది 29 శాతం తక్కువని వెల్లడించారు. కొత్త ఎక్సైజ్ పాలసీతో పెరిగిన ఆదాయం: 'రాష్ట్రంలో కొత్త ఎక్సైజ్ పాలసీతో ఆదాయంలో వృద్ధి నమోదైంది. గత నెలలో రూ.2,116 కోట్ల రాబడి వచ్చింది.



**సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి**

## ఆంధ్రప్రదేశ్ గ్రూప్1 పేపర్లను ప్రైవేటు టీచర్లతో దిద్దించారా?




ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 పరీక్షల జవాబు పత్రాల వాల్యుయేషన్ కేసుకు సంబంధించి పోలీసులు కోర్టుకు వెల్లడించిన అంశాలు చర్చనీయాంశంగా మారాయి. యూనివర్సిటీ ప్రొఫెసర్లతో దిద్దించాల్సిన గ్రూప్-1 పేపర్లను.. నిబంధనలు పక్కనపెట్టి, ప్రైవేటు టీచర్లతో మొక్కుబడిగా దిద్దించినట్టు తమ విచారణలో తేలిందని పోలీసులు చెబు తున్నారు. ఏపీపీఎస్సీ సమక్షంలో వర్సిటీల్లోని కళాశాలల్లో మూల్యాంకనం చేయాల్సిన పేపర్లను అసలు సంబంధం లేని ఓ థర్డ్ పార్టీతో దిద్దించారని కోర్టుకు నివేదించారు. అయితే, నిబంధనల మేరకే మూల్యాంకనం చేయించామని ఈ కేసులో ఏ- గా ఉన్న ఐపీఎస్ అధికారి, అప్పట్లో ఏపీపీఎస్సీ కార్యదర్శిగా ఉన్న సీతారామాంజనేయులు న్యాయాధికారి వద్ద హాజరు పరిచిన సమయంలో చెప్పారు. ఈ కేసులో ఏ2గా ఉన్న మధుసూదన్.. సీతారామాం జనేయు లు ఒత్తిడి చేయడం వల్లే ఈ మూల్యాంకనం కాంట్రాక్టు తీసుకున్నానని చెప్పినట్లు పోలీసులు న్యాయాధికారికి ఇచ్చిన రిపోర్టులో పేర్కొన్నారు. .

# భవిష్యత్తులో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

**ప్రపంచంలో 11వ ఆర్థిక శక్తిగా ఉన్న భారత్.. ప్రధాని మోదీ హయాంలో ఐదో స్థానానికి చేరిందని భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు.**



విజయవాడ: ప్రపంచంలో 11వ ఆర్థిక శక్తిగా ఉన్న భారత్.. ప్రధాని మోదీ హయాంలో ఐదో స్థానానికి చేరిందని భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. భవిష్యత్తులో జపాన్‌ను అధిగమించి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని అభిప్రాయపడ్డారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో భారతీయ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర పదాధికారులు, నీటిసంఘాల అధ్యక్షుల సదస్సులో ఆమె మాట్లాడారు. దేశంలో ఇప్పటికీ నూటికి 58 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. 70 శాతం మంది గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఉన్నారని పేర్కొన్నారు. పర్యావరణ మార్పులు రైతులపై ప్రభావం చూపుతున్నాయని.. వర్షపాతం చూసుకుని అధిక దిగుబడినిచ్చే విత్తనాలు ఎంచుకోవడం ఉత్తమమని వివరించారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. "కనీస మద్దతు ధరపై చట్టబద్ధత కష్టం. ఒకే పంటను వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు పరిస్థితుల మధ్య పండించడమే దీనికి కారణం. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. విత్తనాలకు సంబంధించి కేంద్రప్రభుత్వం జీన్ బ్యాంకును ప్రారంభించింది. 100 వెనుకబడిన జిల్లాలపై ప్రత్యేకదృష్టి సారించి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రూ.3 లక్షల రుణ పరిమితిని రూ.5 లక్షలకు పెంచాం. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను 2006లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎందుకు అమలు చేయలేదు?" అని పురందేశ్వరి ప్రశ్నించారు.

## అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్




**దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు**

**రూ. 22వేల కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం**

**16న శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేశ్**

అనంతపురం:రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయి. ఇందులో భాగంగా అనంత పురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం బేతపల్లిలో రెన్యూ సంస్థ రూ. 22వేల కోట్లతో భారతదేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఈ నెల 16వ తేదీన రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మంత్రి లోకేశ్, రెన్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా నడుమ జరిగిన వ్యూహాత్మక చర్చలు ఫలించడంతో ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రెన్యూ పవర్ ముందుకు వచ్చింది. రెన్యూ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు భారతదేశంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడులలో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు తొలిదశలో రెన్యూ సంస్థ 587 మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై రూ.7 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది.

# ప్రతినెలా సంక్షేమం అందేలా 'ఏడాది క్యాలెండర్'..



అమరావతి: తెలుగుదేశం పార్టీలో ఒకే పదవిలో 3 సార్లు కంటే ఎక్కువ ఉండరాదన్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రతిపాదనపై పొలిట్ బ్యూరోలో నిర్ణయం తీసుకున్నారు. మూడు పర్యాయాలు.. ఆరేళ్లుగా ఉన్న మండల పార్టీ అధ్యక్షుల్ని మార్చాలని నిర్ణయించారు. 3 సార్లు మండల పార్టీ అధ్యక్షులుగా చేసిన వారికి ఆ పైస్థాయి పదవి లేదా ఇతర సమాంతర పదవి ఇవ్వాలని స్పష్టం చేశారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పొలిట్ బ్యూరో సమావేశం ముగిసింది. అనంతరం పొలిట్ బ్యూరో కీలక నిర్ణయాలను మంత్రి అచ్చెన్నాయుడు మీడియాకు వివరించారు.ప్రతి నెలా సంక్షేమం అందేలా ఏడాది క్యాలెండర్ రూపకల్పనకు పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఉగ్రదాడిలో అమరులైన వారికి సంఘీభావంగా ఈనెల 16, 17, 18 తేదీల్లో తిరంగా ర్యాలీలు నిర్వహించాలని పొలిట్ బ్యూరో నిర్ణయించిందని, తెలుగుదేశం, జనసేన, భాజపాతో కలిసి అన్ని నియోజకవర్గాల్లో ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా నిర్వహించిన ప్రధాని మోదీ, త్రివిధ దళాలను పొలిట్ బ్యూరో అభినందిస్తూ తీర్మానం చేసినట్లు వివరించారు. పద్మభూషణ్ అందుకున్న పొలిట్ బ్యూరో సభ్యుడు నందమూరి బాలకృష్ణకు పొలిట్ బ్యూరో అభినందనలు తెలిపిందన్నారు. ముందుగానే దీపం పథకం నగదు చెల్లింపులు..ముందుగానే దీపం పథకం నగదు చెల్లింపులు. లబ్ధిదారుల ఖాతాల్లో సిలిండర్ బుకింగ్ కంటే ముందే నగదు చెల్లించాలని నిర్ణయంఏడాదిలో 3 సిలిండర్ల నగదును ఒకేసారి చెల్లించాలని నిర్ణయంలబ్ధిదారులు సిలిండర్ ఎప్పుడు బుక్ చేసుకున్నా, సిలిండర్ తీసుకోకపోయినా 3 సిలిండర్ల నగదు ఒకేసారి వారి ఖాతాల్లో వేసేలా నిర్ణయం ప్రతి నెలా సంక్షేమం అందేలా ఏడాదికి సరిపడా సంక్షేమ క్యాలెండర్ విడుదలకు నిర్ణయంజూన్ 12న ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు ఫించన్లు ఇవ్వాలని నిర్ణయంలక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు గత ప్రభుత్వం నిలుపుదల చేసిన ఫించన్లు పునరుద్ధరించాలని నిర్ణయంతల్లికి వందన ం, అన్నదాత సుఖీభవ పథకాలు జూన్ 12న ప్రారం భించాలని నిర్ణయంమహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం రెండు నెలల్లో ప్రారంభించేలా చర్యలకు నిర్ణయం

మిగతా 2లో

# నేటినుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

**12 ఏళ్ల తరువాత జరుతున్న పుష్కరాలు**

**పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం**

**హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సిఎం రేవంత్**

**సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం**

**హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు**




**ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హెూమం వంటివి నిర్వహిస్తారు.**

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ఈ సంవత్సరం కుంభవృష్టి!!

న్యూఢిల్లీ: నైరుతీ రుతుపవనాలు మే 13న దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించాయి. ఇంత త్వరగా రావడం గత ఏడు సంవత్సరాల్లో ఇదే తొలిసారి. ఈ కారణంగా.. ఆర్ఐడీ అండమాన్ సముద్రం దగ్గర మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ గాలులు ఇప్పుడు కేరళవైపు తమ ప్రయాణం సాగిస్తాయి. ఇవి మే 27 నాటికి కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా. ఐతే.. ఇప్పటికే కేరళతోపాటూ.. దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతీ ఆగమన సమయంలో ఇలా వర్షాలు కురుస్తుండటం కలిసొచ్చే అంశం.వాతావరణంలో వచ్చిన మార్పులు.. ఈ సంవత్సరం అతి భారీ, కుండపోత వర్షాలు కురిపించేందుకు అనుకూలంగా ఉన్నాయి. పైగా నాలుగు రోజులు ముందే వస్తున్నాయి కాబట్టి.. ఈ సంవత్సరం సాధారణంగా కంటే కొంత ఎక్కువగా.. 104 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది అని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. మామూలుగా జూన్ 1న కేరళను తాకే నైరుతీ రుతుపవనాలు.. ఈసారి 27నే తాకేలా ఉండటం వల్ల.. దక్షిణాది రాష్ట్రాల్లోకి కూడా త్వరగా వచ్చే అవకాశాలు ఉన్నాయి.అంచనాలకు తగినట్లే మే 27న కేరళను తాకితే.. 28, 29 తేదీల్లో త్వరగాలతో విస్తరించే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత 30, 31 తేదీల్లో తమిళనాడు, ఏపీలోని రాయలసీమలోకి వచ్చే అవకాశాలు ఉంటాయి. క్రమంగా అవి ఏపీ, తెలంగాణ అంతటా విస్తరించగలవు. ఐతే.. ఇక్కడే ఒక సమస్య ఉంది. ప్రతీ సంవత్సరం నైరుతీ గాలులు ఏపీ, తెలంగాణకు త్వరగా రావట్లేదు. మన రాష్ట్రాలకు వచ్చేసరికి నెమ్మది అయిపోతున్నాయి. ఇందుకు కారణం.. బంగాళాఖాతం నుంచి వ్యతిరేక దిశలో వచ్చే గాలులే. అందువల్ల జూన్ 2వ వారంలో ఏపీ, తెలంగాణలోకి నైరుతీ రుతుపవనాలు వచ్చే అవకాశాలు ఉంటాయనుకోవచ్చు.మామూలుగా మనం వర్షాల కోసం నైరుతీ గాలులపై ఆధారపడతాం. ఈసారి ఆ అవసరం ఎక్కువగా రావట్లేదు. నైరుతీ రాకముందే.. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు రెండు రాష్ట్రాల్లో తరచూ కురుస్తూనే ఉన్నాయి. పగలంతా వేడి ఉంటూ, రాత్రిళ్లు వానలు పడుతున్నాయి. మరో అద్భుతమేంటంటే.. బంగాళాఖాతంలో భారీగా మేఘాలు ఉన్నాయి. వాటికి తోడు.. ఆగ్నేయ ఆసియా మొత్తం మేఘాలు ఉన్నాయి. అలాగే.. భూమధ్య రేఖ దగ్గర కూడా చాలా మేఘాలు పోగై ఉన్నాయి. ఇవన్నీ అతి భారీ వర్షాలు కురిపించే అవకాశాలు ఉన్నాయి.అంటార్కిటికా నుంచి వస్తున్న సుడి గాలులు.. ఓ వారంలో.. భూ మధ్య రేఖను తాకే అవకాశాలు ఉన్నాయి. ఈ గాలులు కూడా తోడైతే.. ఇక కుండపోత వర్షాలకు అనుకూల వాతావరణం తయారైనట్లే. అందువల్ల ఈసారి వర్షాకాలంతో జాగ్రత్తగా ఉండాలి. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇప్పటి నుంచి ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టుకోవాలి. గతేడాది విజయవాడలో కొంత భాగం మునిగిపోవడం చూశాం. ఈసారి అలా జరగకుండా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వాలు అప్రమత్తం అవ్వాల్సిన పరిస్థితి ఉంది.ఈసారి నైరుతీ రుతుపవనాలు.. రైతులకు బాగా మేలు చేస్తాయి. ఖరీఫ్ సీజన్ పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడతాయి కాబట్టి.. రైతులకు మేలు చేస్తుంది. ఐతే.. ఒక సమస్య కూడా ఉంది. భూమధ్య రేఖ దగ్గర ఉన్న మేఘాలను బట్టీ చూస్తే.. కుండపోత వర్షాలు కురిసేలా ఉన్నాయి. అలా కురిస్తే, రైతులకు ఇబ్బందులు తప్పవు. పంటలు నీట మునిగే ప్రమాదం ఉంటుంది. దీనిపై అధికారులు ఫోకస్ పెట్టాల్సిన అవసరం కనిపిస్తోంది. ఐఎండీ అంచనాల ప్రకారం.. ఈ సంవత్సరం నైరుతీ రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లోకి జూన్ మొదటి వారంలో ప్రవేశించే అవకాశం ఉంది. %×వీఆ% అమరావతి శాస్త్రవేత్త ఎస్.కరుణ సాగర్ ప్రకారం, ఉత్తర కోస్తాంధ్రలో అధిక వర్షపాతం నమోదవుతుంది. గత సంవత్సరం రాష్ట్రంలో 21 శాతం అధిక వర్షపాతం నమోదైంది, ఈ సంవత్సరం కూడా సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని అంచనా. ఐతే.. గతేడాది వర్షాకాలం ప్రారంభంలో కొద్దిగా వర్షాలు కురిసి.. తిరిగి వర్షాకాలం చివర్లో భారీగా కురిశాయి. ఈసారి ప్రారంభం నుంచే భారీగా కురిసే అవకాశాలు ఉంటాయి. తెలంగాణలో జూన్ 12 నాటికి నైరుతీ రుతుపవనాలు చేరుకునే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ సంవత్సరం రాష్ట్రంలో సాధారణం కంటే అధిక వర్షం కురిసే అవకాశం ఉందని, రైతులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపింది. ఐతే.. ఇప్పటికే తెలంగాణలో వాతావరణం వర్షాలకు అనుకూలంగా ఉంది. అందువల్ల అనుకున్నట్లే నైరుతీ అదే జోరు కొనసాగిస్తే, తెలంగాణలో కూడా కుండపోత వర్షాలు కురిసే ప్రమాదం ఉంటుంది. అలాగే ఈ వర్షాలు కొందరికి కలిసొస్తాయి, కొందరికి కష్టాలు తెస్తాయి అనుకోవచ్చు. పైగా మధ్యప్రదేశ్‌లో అధిక వర్షాలు కురుస్తాయని అంచనా. ఆ నీరు తెలంగాణకు వస్తే, తెలంగాణలో వరదలు వచ్చేందుకు అవకాశాలు ఉంటాయి. అప్రమత్తంగా ఉండటమే మేలు. మొత్తంగా ఈ సంవత్సరం అధిక వేడిని తెచ్చే ఎల్‌నినో పరిస్థితులు లేవు. పైగా అంటార్కిటికా.. అనుకూల పరిస్థితులు కల్పించింది. అందువల్ల ఈసారి న్యూట్రల్ %జుచీూ% పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటి కారణంగా ఈ సంవత్సరం మంచి వర్షాలు కురుస్తాయని అంచనా. ఈ వర్షాల వల్ల మన తెలుగు రాష్ట్రాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి. చెరువులు, కుంటలు కూడా నిండుతాయి. నదులు ఉప్పొంగి ప్రవహించే పరిస్థితి రానుంది. ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండాం. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో మరో మూడు రోజులు పాటు ఉష్ణోగ్రతలు మరింత ఎక్కువ అవుతాయని, రానున్న మూడు రోజులు ఎండలు తీవ్రంగా ఉంటాయని విశాఖపట్నం వాతావరణ కేంద్రం అధికారి జగన్నాథ్ కుమార్ వివరించారు. ఏపీ రాష్ట్రంలో రానున్న రెండు రోజులు భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నట్లు వెల్లడించారు. కొన్నిచోట్ల పిడుగులతో కూడిన భారీ వర్షాలు, మరికొన్ని చోట్ల ఎండలు ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.బుధవారం అల్లూరి సీతారామరాజు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, వైఎస్సార్, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు, శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, విజయనగరం, కోనసీమ, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గంటకు 50-60 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు.ఇక గురువారం అల్లూరి సీతారామరాజు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, వైఎస్సార్, కర్నూలు, తిరుపతి జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.అలాగే ఉష్ణోగ్రతలు 41-43ళీ%జ% మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందన్నారు. విజయనగరం-3, పార్వతీపురంమన్యం-8, తూర్పుగోదావరి-1 మండలాల్లో తీవ్రవడగాలులు (12), మరో 35 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అటు మంగళవారం తిరుపతి జిల్లా వెంకటగిరిలో 43.2ళీ%జ%, అల్లూరి సీతారామరాజు జిల్లా కొండాయిగూడెం 42.9ళీ%జ%, నెల్లూరు జిల్లా దగదర్తి, ప్రకాశం జిల్లా దరిమడుగులో 42.8ళీ%జ%, ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి, ఏలూరు జిల్లా రాజుపోతెపల్లె, పల్నాడు జిల్లా అమరావతిలో 42.7ళీ%జ%, బాపట్ల జిల్లా వల్లపల్లిలో 42.4ళీ%జ% చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని 16 ప్రాంతాల్లో, పల్నాడు 10, ఏలూరు 8, ప్రకాశం 8, తిరుపతి 8 సహా ఇతర చోట్ల కలిపి 74 ప్రాంతాల్లో 41ళీ%జ% కు పైగా ఉష్ణోగ్రతలు రికార్డైనట్లు వివరించారు. ఎండ తీవ్రంగా ఉండి బయటకు వెళ్ళేప్పుడు తలకు టోపీ, కర్చీఫ్ కట్టుకోవాలి, గొడుగు కూడా ఉపయోగించాలి. చెవుల్లోకి వేడి గాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలి. గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని సూచించారు.

# 10కోట్ల మంది రైతులకు భారీ శుభవార్త

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సుమారు 10కోట్ల మంది రైతులకు వచ్చే నెలలో భారీ శుభవార్త వినిపించనుంది మోదీ సర్కార్. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 2025 జూన్ నాటికి రూ. 2,000 అన్నదాతల బ్యాంక్ అకౌంట్లో జమ చేయనుంది. ఈ స్కీమ్ ద్వారా రైతులకు అందుతున్న 20వ విడత ఆర్థిక సహాయం ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఆర్థికంగా చేయూతనివ్వడం ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశ్యం. అయితే దీనికి గురించి ప్రభుత్వం ఇంకా కచ్చితమైన తేదీని ప్రకటించకపోయినప్పటికీ జూన్ మొదటి వారంలో ఈ మొత్తం జమ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చివరి విడత డబ్బు రూ. 2000 ను ప్రధాన మంత్రి మోదీ 2025 ఫిబ్రవరి 24న బీహార్ లోని భాగల్ పూర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో రిలీజ్ చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఈ ప్రయోజనం చేకూరింది. తర్వాత ఇన్ స్టాల్ మెంట్ అయిన రూ. 2,000 అకౌంట్లో జమ కావాలంటే రైతులు తప్పనిసరిగా తమ ఈ కేవైసీని పూర్తి చేయాలి. పీఎం కిసాన్ అధికారిక వెబ్ సైట్లో కూడా ఈ రూల్ పాటించాలని స్పష్టంగా చెప్పారు. ఈ కేవైసీ పూర్తి చేయనట్లయితే రూ. 2,000 మొత్తం రైతుల అకౌంట్లో జమ కాదు. అంతేకాదు రైతులు తమ భూమి రికార్డులు సరి చూసుకోవాల్సి ఉంటుంది. బ్యాంకు అకౌంట్స్ ఆధార్ కార్డులతో లింక్ అయి ఉన్నాయని నిర్ధారించుకోవాలి. ఈ ముఖ్యమైన పనులు పూర్తవ్వకుంటే రావాల్సిన డబ్బులు అకౌంట్లో ఆగిపోతాయి. రైతులు తమ ఇళ్ల నుంచే ఓటీపీ ఆధారిత పద్ధతిలో సులభంగా ఈ కేవైసీని పూర్తి చేయవచ్చు. హోంపేజీలో కనిపించే ఈ కేవైసీ ఆప్షన్ పై క్లిక్ చేయాలి. తర్వాత ఆధార్ కార్డ్ నెంబర్, అక్కడ కనిపించే సెక్యూరిటీ కోడ్ ఎంటర్ చేయాలి. సెర్చ్ పై క్లిక్ చేసి ఆ తర్వాత ఆధార్ తో లింక్ అయిన మొబైల్ నెంబర్ ఎంటర్ చేయాలి. మొబైల్ కు ఓటీపీ వస్తుంది. దాన్ని అక్కడ ఎంటర్ చేస్తే ఇ కేవైసీ ప్రక్రియ కంప్లీట్ అవుతుంది.

## జైల్లో అదనపు సౌకర్యాలు కల్పించండి గాలి జనార్ధన్ రెడ్డి పిటిషన్

హైదరాబాద్: ఓబుళాపురం మైనింగ్ కుంభకోణం కేసులో చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్న గాలి జనార్ధనరెడ్డి, తనకు జైలులో అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ నాంపల్లి సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఓబుళాపురం మైనింగ్ కేసులో సుదీర్ఘ విచారణ అనంతరం సీబీఐ కోర్టు గాలి జనార్దనరెడ్డిని దోషిగా నిర్ధారించి ఏడేళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నారు. జైలులో ఇప్పటికే అందుతున్న వసతులకు తోడు, మరిన్ని వ్యక్తిగత, ఆరోగ్య సంబంధిత అదనపు సదుపాయాలు కావాలని గాలి జనార్ధనరెడ్డి అభ్యర్థించారు. ఇందుకోసం తన న్యాయవాదుల ద్వారా నాంపల్లిలోని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ కోర్టు రిజిస్ట్రీ వద్ద పరిశీలనలో ఉంది. త్వరలో విచారణకు స్వీకరించాలా అనే విషయంలో న్యాయమూర్తి నిర్ణయం తీసుకోనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ స్కాం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో గాలి జనార్దనరెడ్డి, ఆయన సహచరులు అక్రమంగా ఖనిజ సంపదను తవ్వి వేల కోట్ల రూపాయల మేర అక్రమ ఆదాయాన్ని సంపాదించినట్లు సీబీఐ ఆధారాలు సేకరించింది.

# పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటమా!?



**హైదరాబాద్:** మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్, ములుగు జిల్లాల పర్యటనకు రానున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజాగ్రహానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? అని రాహుల్ గాంధీని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద ప్రజల ఇండ్లతో పాటు వారి జీవనోపాధిని నాశనం చేయడానికి నిరంతర ప్రయత్నం చేయడానికి కారణం ఏంటి ? వరంగల్‌లో కూల్చివేతలు ఎందుకు జరుగుతున్నాయని రాహుల్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. ఈరోజు (మే 14న) మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించే మార్గాన్ని 'అందం'గా చేయడానికి అని ప్రజలకు చెబుతున్నారు. అలాంటి చర్యలు చేస్తున్న మీ కాంగ్రెస్ నేతలు మీది ప్రజా పాలన అని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలంటూ ఘాటుగా స్పందించారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు, మరోవైపు 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు చేశారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. పేదల జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేయాల్సి వచ్చింది?. మీ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం మేం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ షేర్ చేసిన వీడియోలో ఏముందంటే.. రోడ్డు పక్కన ఉన్న పేదల గుడిసెలు, వారి చిన్న చిన్న షాపులను సిబ్బంది తొలగిస్తున్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లో పాల్గొనే అందెగత్తెలు నేడు వరంగల్ జిల్లాకు రానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప టెంపుల్ లాంటి ప్రముఖ కట్టడాలను వారు సందర్శించనున్నారు. దాంతో తమ లాంటి పేదలకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వారెవరో విదేశాల నుంచి అందగత్తెలు వస్తే మాకు అన్యాయం ఎందుకు చేస్తున్నారు. మా పొట్ట ఎందుకు కొడుతున్నారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసింది మేమా, లేక మిస్ వరల్డ్ అందెగత్తెలు వచ్చి ఓట్లు వేశారా అని కొందరు పేదలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్



న్యూఢిల్లీ: న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో బుధవారం 52వ సీజేఐ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ బీఆర్ గవాయ్ చేత ప్రమాణం చేయించారు. సీజేఐగా బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?ర్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తాజా ప్రమాణ స్వీకారంతో భారతదేశంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి బౌద్ధుడిగా చరిత్ర సృష్టించారు. ఈ ఏడాది నవంబర్ 23న గవాయ్ పదవి విరమణ చేయనున్నారు. 1960 నవంబరు 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు బీఆర్ గవాయ్. ఆయన తండ్రి రామకృష్ణ గవాయ్ రాజ్యసభ మాజీ సభ్యుడు. మహారాష్ట్రలో ప్రముఖ నేత. బీఆర్ గవాయ్ నాగ్‌పూర్ యూనివర్శిటీలో లా డిగ్రీ పొందారు. 25 ఏళ్ల వయసులో 1985 మార్చి 16న న్యాయవాదిగా కెరీర్ మొదలుపెట్టారు. వృత్తిలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగిన ఆయన 2003 నవంబరులో బాంబే హైకోర్టులో అడిషనల్ జడ్జిగా నియమితులయ్యారు. 2005 నవంబర్ నెలలో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ముంబై, నాగ్‌పూర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో బీఆర్ గవాయ్ న్యాయమూర్తిగా సేవలందించారు. ఈ క్రమంలో 2019 మే 24న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. దాదాపు గత ఆరేళ్ల కాలంలో ఆయన కొన్ని వందల ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని ఎన్నో రాజ్యాంగ, సివిల్, క్రిమినల్ చట్టాలు, ఆర్బిట్రేషన్, వాణిజ్య వివాదాలు విద్య, పర్యావరణం లాంటి పలు కేసుల విచారణ చేపట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పిటిషన్లను గవాయ్ బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే. 51వ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవి విరమణ చేయడం, తన తరువాత బీఆర్ గవాయ్ పేరును సిఫార్సు చేశారు. 52వ సీజేఐగా ఇటీవల నియమితులైన జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం నాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు. నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషేధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్‌వర్క్‌లో ఉప-వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీలు) మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమీలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నంగా ఉండవచ్చు' అని అన్నారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవాయ్ కూడా ఒకరు.'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు. కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన ప్రక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశిరచింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, గరిష్ఠ శిక్ష విధించడానికి దిగువ కోర్టు నిర్దిష్ట కారణాలను అందించలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు శిక్షను నిలిపివేసింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారించింది. అయితే, విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని పేర్కొంటూ స్వచ్ఛందంగా కేసు నుంచి తప్పుకునేందుకు ముందుకొచ్చారు. చివరికి, కేసును గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 2023లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ మంజూరు చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లకు కుట్ర పన్నారనే ఆరోపణలు తీస్తాపై ఉన్నాయి. 'లిక్కర్ స్కాం' కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు 2024లో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయమూర్తులు భూషణ్ గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ముందు సిసోడియా బెయిల్ విచారణ జరిగింది. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో, 17 నెలలు కస్టడీలో గడిపిన సిసోడియా జైలు నుంచి విడుదలయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తికి సంబంధించి సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫాం 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేసి సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు భావించింది. ఈ విషయాన్ని కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ కేసును న్యాయ మూర్తులు అరుణ్ మిశ్రా, భూషణ్ గవాయ్, కృష్ణ మురారితో కూడిన ధర్మాసనం విచారించింది. ప్రశాంత్ భూషణ్ పోస్టు కోర్టు ధిక్కారమని బెంచ్ తేల్చింది.

# నేటినుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

**కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు..ప్రధానంగా ఈ కాలేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టింది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హోమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనియాజమాన్యం నిర్ణయించింది. ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులు పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు.పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడుపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి.

## కల్నల్ సోఫియాపై అనుచిత వ్యాఖ్యలు

భోపాల్: కల్నల్ సోఫియా ఖురేషిపై మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి విజయ్ షా చేసిన అవమానకర, మతపరమైన, లైంగిక వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించింది. మంత్రి విజయ్ షాపై కేసు నమోదు చేయాలని రాష్ట్ర పోలీస్ చీఫ్‌ను ఆదేశించింది. లేకుంటే దీనిని కోర్టు ధిక్కరణగా భావిస్తామని తెలిపింది. పహల్గామ్ ఉగ్ర దాడికి ప్రతీకరంగా భారత్ సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీతో కలిసి మీడియాకు బ్రీఫింగ్ ఇచ్చారు. పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన సైనిక చర్యల గురించి వివరించారు. కాగా, మధ్యప్రదేశ్ గిరిజన వ్యవహారాల మంత్రి విజయ్ షా, మంగళవారం మోవ్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కల్నల్ సోఫియా ఖురేషి నుద్దేశించి వ్యాఖ్యలు చేశారు. 'వారు హిందువుల బట్టలు విప్పి చంపారు. వారి సోదరిని మోదీ పంపారు. మేం వారి బట్టలు విప్పలేకపోయాం. కాబట్టి వారి మతానికి చెందిన ఒక కుమార్తెను పంపాం. మా సంఘంలోని సోదరీమణులను మీరు వితంవులు చేశారు. కాబట్టి మీ సంఘంలోని ఒక సోదరి మిమ్మల్ని వివస్త్రను చేస్తుంది. ప్రతీకారం తీర్చుకోవడానికి మీ మతం కుమార్తెలను పాకిస్థాన్‌పైకి పంపవచ్చని మోదీ నిరూపించారని అన్నారు. మరోవైపు మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి విజయ్ షా చేసిన ఈ వ్యాఖ్యలపై మజీ సైనిక అధికారులతోపాటు- ప్రతిపక్ష పార్టీలు మండిపడ్డాయి. ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే డిమాండ్ చేశారు. అయితే తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని విజయ్ షా తెలిపారు. ఎవరైనా తప్పుగా భావిస్తే ఒకసారి కాదు పదిసార్లు క్షమాపణ చెబుతానని అన్నారు.

# కడప జిల్లాలో తీవ్ర విషాదం

కడప: వేసవి సెలవులకు బంధువుల ఇంటికి వచ్చిన చిన్నారులు ప్రమాదవశాత్తూ చెరువులో మునిగిపోయారు. ఈతకు వెళ్లి నీళ్లలో గల్లంతయ్యారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లెలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుందీ విషాదం. ఐదుగురు చిన్నారులలో నలుగురు బంధువుల ఇంటికి వచ్చిన వారే కావడం గమనార్హం. ఆడుకోవడానికి వెళ్లిన బాలురు చీకటి పడుతున్నా తిరిగి రాకపోవడంతో మల్లేపల్లెలో కలకలం రేగింది. వారిని వెతుక్కుంటూ వెళ్లిన కుటుంబ సభ్యులు, బంధువులకు చెరువు ఒడ్డున పిల్లల బట్టలు కనిపించాయి. దీంతో వెంటనే అధికారులకు సమచారం అందించగా.. హుటాహుటిన అక్కడికి చేరుకున్న అధికారులు గజ ఈతగాళ్లను పిలిపించి చెరువులో గాలింపు చేపట్టారు.

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి కొటికలపూడి గ్రామ నూతన కార్యవర్గం

**విజయవాడ :- (ఉదయం న్యూస్) 14-05-2025**



టిడిపి గ్రామ అధ్యక్షుడు గా అర్జా సుధాకర్ సుధాకర్ ఎన్నికనూతన కార్యవర్గానికి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలువిజయవాడ : మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలంలోని కొటికలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా ఎంపికైన అర్జా సుధాకర్ సుధాకర్ తోపాటు, నూతనంగా ఎంపికైన పార్టీ నూతన కార్యవర్గ సభ్యులు కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ ను కలిసి గ్రామ పార్టీలో నూతన కార్యవర్గ సభ్యులుగా తమకి అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ కొటికలపూడి గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడిగా ఎంపికైన అజ్జా సుధాకర్ కు అభినందనలు తెలపటంతో పాటు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు.ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన కొలాకాని తిరుపతి రావు, సెక్రటరీ గంద్రాల కిషోర్ తోపాటు ఇతర కార్యవర్గ సభ్యులకి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ మల్లేటి రామారావు, వైస్ ఎంపీపీ బండి వెంకటేశ్వరరావు, టిడిపి గ్రామ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, వీర్ల వెంకయ్య, శ్రీనివాసరావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్

**విజయవాడ :-(ఉదయం న్యూస్) 14-05-2025**



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ కి బుధవారం విచ్చేసిన కె.ఎస్ జవహర్ కి ఎంపి కేశినేని శివనాథ్ సాదర స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ కి అభిందనలు తెలపటంతో పాటు శాలుతో సత్కరించి కొండపల్లి బొమ్మను బహుకరించారు. తనకి అభినందలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్ కు కె.ఎస్ జవహర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి బాబురావు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అశీష్ లాల్, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దేవినేని చందు, తెలుగు యువత గంపలగూడెం మండల మాజీ అధ్యక్షుడు జానకీ రామ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పెరిపి ఈశ్వర్

**విజయవాడ:-(ఉదయం న్యూస్ ) 14-05-2025**



విజయవాడ : కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పెరిపి ఈశ్వర్, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ లను కలిశారు. కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పెరిపి ఈశ్వర్ కి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలపటంతోపాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి శాలువాతో సత్కరించి వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహుకరించారు. తనపై నమ్మకంతో కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని),
ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కు పెరిపి ఈశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), టిడిపి సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దేవినేని చందు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడ.

**విజయవాడ:-(ఉదయం న్యూస్)**



ఈరోజు ఉదయం శ్రీ కనక దుర్గమ్మ వారికి చేనేత కార్మికులైన భక్తులు అగ్గిపెట్టె లో పట్టు చీర సమర్పించారు.
తెలంగాణ రాష్ట్రం సిరిసిల్ల వాస్తవ్యుడైన చేనేత కళాకారుడు నల్ల విజయ్ కుమార్ వారి తండ్రి నల్ల పరంధాములు వారసత్వానికి పునికి పుచ్చుకొని చేనేత కళారంగంలో అగ్గిపెట్టలో చీర మరియు శాలువను, కుట్టు లేకుండా లాల్చి పైజామా మరియు జాతీయ జెండాను అంతేకాకుండా మూడు కొంగుల చీరను మరియు ఊసరవెల్లిలా రంగులు మార్చే చీర మరియు సుగంధ ద్రవ్యాల సువాసన వచ్చే చీర, దబ్బనంలో దూరిపోయే చీర, బంగారం, వెండి చీరలు రూపొందించిన అద్భుతమైన కళాకారుడు.

ఈ చేనేత కుటుంబం ప్రతి రెండేళ్లకోసారి వారి ఇంటి ఇమిడే పట్టు చీర తయారుచేసి అమ్మవారికి అందించడం జరిగినది. చీర బరువు100 గ్రాములు, దీని పొడవు ఐదున్నర మీటర్లు మరియు వెడల్పు 48 ఇంచులు. దీనిని పూర్తిగా పట్టు దారాలతో మరియు గోల్డ్ జరి వాడడం జరిగిందని, దీనిని తయారు చేయడానికి సమయం సుమారుగా ఐదు రోజులు పట్టిందని నల్ల విజయ్ కుమార్ తెలిపారు.ఆలయకార్యనిర్వాహణాధికారి వి. కె.శీనానాయక్ వీరిని అభినందించి, అమ్మవారి ప్రసాదములను అందించారు.

# రాష్ట్రం లో వడ్ల కొనుగోలు విషయంలో రైతులు పడుతున్న ఇబ్బందులపై స్పందించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి...



రైతులంతా ఆగచాట్లకు గురైతుంటే రాష్ట్ర సర్కార్ అందాల పోటీలపై శ్రద్ధ పెడుతుంది...చాలా బాధపడేటువంటి విషయం..రైతులకు సర్కార్ ఇచ్చిన అనేక హామీల మాట నిలబెట్టుకోవడం లో విఫలం అయినా కష్టపడి పంట సాగు చేశారు..చివరకు కొనే దగ్గర రైతంగాం అనేక రకాల అవస్థలకు గురవుతున్నారు..కొనుగోలు విషయం లో ప్రతిరోజు రైతులు ధర్నా చేస్తున్నారు... రోడ్లపైకి వస్తున్నారు..రాజకీయ పార్టీలు చేస్తున్నవి కావు... స్వచ్ఛందంగా రోడ్ల మీదకు వచ్చి ధర్నా చేస్తున్నారు..పండించిన పంటకొంటాం అన్న సర్కార్ ఎందుకు కొనట్లేదాని రైతులు ప్రశ్నిస్తున్నారు..కొనుగోలు కేంద్రాల దగ్గర పడిగాపులు ఎందుకు కాయల్సి వస్తుంది..ధాన్యం కాంట వేయడానికి... వేసిన దానిని మిల్లులకు తరలించడానికి రోజుల తరబడి సమయం పడుతుంది..పది హేను నుండి ఇరవై రోజులు ప్రాసెస్ కంప్లీట్ కావడానికి సమయం పడుతుంది...తీవ్రమైన ఎండలు ఉన్నాయి.. ఎందుకు సర్కార్ ఇంత వైఫల్యం చెందుతుంది.. ఏం జరుగుతుంది అసలు??కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలించడం లో ట్రాన్స్పోర్ట్ చాలా కీలకం...బి ఆర్ ఎస్ హాయం లో ట్రాన్స్ పోర్ట్ టెండర్ లు పారదర్శకంగా నిర్వహించాము.వాళ్ళు వాహనాలు సకాలంలో పంపించకపోతే టెండర్ రద్దు చేసేవాళ్ళం..ట్రాన్స్పోర్ట్ టెండర్ లు వారికి అర్హత లేకున్నా.. వాహనాలు లేకున్నా కాంగ్రెస్ కార్యకర్తలకు కట్టబెట్టారు.అందుకే ట్రాన్స్పోర్ట్ వ్యవస్థ కుప్పకూలిం ది..గన్ని బ్యాగ్ ల సరఫరా సరిగా లేదు.. కొత్తవి ఇవ్వట్లేదు..కిందమీద పడి మిల్లులకు ధాన్యం వెళితే తరుగు తీస్తున్నారు..మిల్లర్లు చెప్పి మరీ తరుగు తీస్తున్నారు.. వారి మీద ప్రభుత్వానికి నియంత్రణ లేదు..ప్రత్యక్షంగా దోపిడీ జరుగుతుంది..వడగళ్ళ వాన పడి పంట నష్టపోతే పరిహారం లేదు..అకాల వర్షానికి ధాన్యం తడిసి కొట్టుకుపో తుంది..దీనికి బాధ్యత ఎవరు వహించాలి.. సర్కార్ కి చీమ కుట్టినట్లు అయినా ఉన్నదా??రైతులు ఇన్ని రకాల ఇబ్బందులు పడుతుంటే మీరు అందాల పోటీల్లో నిమగ్నం అయి వుంటారా?మంత్రులు
రైతులు ఇబ్బందుల పైన ఒక్కనాడు సమీక్షించి సాంత్వాన కల్పించిన దాఖలాలు లేవు..హెలికాప్టర్ లో తిరుగుతున్న మంత్రులు... రైతుల దగ్గరికి కార్ లల్లో కూడ వెళ్లట్లేదు..రైతులు ఇబ్బందులు కన్పించడం లేదా?ఇదేక్కడి దుర్మార్గం.. ఇదేక్కడి అన్యాయం..రైతులు గగ్గోలు పెడుతు న్నారు. .కాంగ్రెస్ కి ఓటు వేసి పాపం చేశామని రైతులు చెంప లు వేసుకుంటున్నారు..కొందరు ప్రభుత్వాన్ని మాట్లా డకూడని దుర్భాషలాడుతున్నారు .తక్షణమే తడిసిన, కొట్టుకుపోయిన ధాన్యం కు రైతంగానికి పరిహారం కట్టించాలి..

# ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్

**విజయవాడ (ఉదయం న్యూస్)**



విజయవాడ : ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమితులైన సీనియర్ జర్నలిస్ట్, రచయిత ఆలపాటి సురేశ్‌కుమార్ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ కి బుధవారం విచ్చేసిన ఆలపాటి సురేష్ కి ఎంపి కేశినేని శివనాథ్ సాదర స్వాగతం పలికారు. ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమితులైన ఆలపాటి సురేష్ కి అభిందనలు తెలపటంతో పాటు శాలుతో సత్కరించి బుద్ధుడి ప్రతిమను బహుకరించారు. తనకి అభినందలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్ కు ఆలపాటి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎన్టీఆర్
జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు ,టిడిపి సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్, టిడిపి యువనాయకుడు దేవినేని చందు పాల్గొన్నారు.

# ఆలయ భూముల కౌలుకు వేలం

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**




శిరివెళ్ళ: మండలంలోని వివిధ ఆలయాల మాన్యం భూముల కౌలుకు బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు కోటపాడు గ్రూప్ ఈవో రామాంజనేయ శర్మ తెలిపారు: 19 తేదీన చెన్నూరు కోటపాడు శ్రీ వీరభద్ర , చెన్నకేశవ స్వామి ఆలయాల మాన్య భూములకు, 26వ తేదీన సిరివెళ్ల ఈశ్వర స్వామి ఆలయ మాన్య భూముల కౌలుకు బహిరంగ వేలం పాటలు జరుగుతాయన్నారు :ఆసక్తి గలవారు డిపాజిట్లు చెల్లించి వేలం పాటలలో పాల్గొనవ వచ్చునన్నారు:

## కాల్పుల విరమణతో మోడీ ఇమేజ్ పెరిగిందా..తగ్గిందా!

పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రధాని మోడీ రాజకీయ ఇమేజ్‌ను ప్రభావితం చేసిందా అన్న చర్చ దేశ ప్రజల మధ్య తీవ్రంగా సాగుతోంది. ఆపరేషన్ సిందూర్, బాలాకోట్ దాడులతో ఉగ్రవాద వ్యతిరేక యోధుడుగా ఇమేజ్‌ని సొంతం చేసుకున్న మోడీ ఇప్పుడు ఎందుకిలా చేశారు అనే ప్రశ్న అందరి మదిలో మెదులుతోంది. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ ఎంతగానో బెదిరిపోయింది. అది అనివార్యంగా చర్చలకు వచ్చేలా చేసింది. అయితే, యుద్ధ క్షేత్రంలో దాయది పై పూర్తిగా పై చేయి సాధించిన భారత్.. మరోమారు అది వికృత చేష్టలకు పాల్పడకుండా ఎలాంటి ఒప్పందాలు లేకుండానే కాల్పుల విరమణకు ఎందుకు ఒప్పుకుంది అనేది ప్రశ్న. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌ని భయపెట్టగలిగాము..కానీ అది ఎంత కాలం అనే ప్రశ్న అనివార్యంగా వస్తుంది. ఒకవైపు, కాల్పుల విరమణ.. మరోవైపు పాకిస్తాన్ ఎప్పటిలాగే ఎల్‌ఓసీ వద్ద తన కుక్కబుద్ధి ప్రదర్శన. అది మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేసేందుకు అందివచ్చిన అవకాశాన్ని భారత్ ఎందుకు వదులుకుంది? ఏ ఒత్తిడులకు తలొగ్గి కాల్పుల విరమణకు ఒప్పుకుందో ప్రధాని మోడీ ప్రజలకు చెప్పాలంటూ ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందం రాజకీయ రాజీగా విమర్శలు ఎదుర్కొంటోంది. అయితే ఈ నిర్ణయం మోడీ దీర్ఘకాల వ్యూహాత్మక దృష్టిని ప్రతిబింబిస్తుందని అధికార వర్గాలు అంటున్నాయి. కానీ దీనిని అర్థం చేసుకునే స్థితిలో ఇప్పుడు భారత ప్రజలు ఉన్నారా? విమర్శకులు కూడా ఈ నిర్ణయాన్ని మోడీ స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్‌కు ఎదురుదెబ్బగా చూస్తున్నారు. పాకిస్తాన్ బలహీనత, అంతర్జాతీయ ఒత్తిడి ఈ ఒప్పందానికి దారితీశాయనేది బహిరంగ రహస్యం. ఏదేమైనా, ఆపరేషన్ సిందూర్ తో ప్రధాని మోడీ ఇమేజ్ ఒక్కసారిగా పైకెళ్లి, ఆ తర్వాత ఆయన భక్తులు కూడా ఉస్సూరుమనే పరిస్థితి ఏర్పడిందనేది కళ్లముందు కనిపిస్తున్న నిజం. వారే కాదు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, మేధావులు, రక్షణ రంగ నిపుణులు, కళాకారులు, జర్నలిస్టులు ఇలా ప్రతీ ఒక్కరూ తీవ్ర నిరాశకు లోనయ్యారు. దీంతో ఆత్మరక్షణలో పడిన ప్రధాని మోడీ డ్యామేజీ కంట్రోల్‌కు దిగినట్టు కనిపిస్తోంది. సోమవారం జాతినుద్దేశించి ప్రసంగించడం, ఆ మరుసటి రోజే పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించడం ఇందులో భాగమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'కాల్పుల విరమణ'పై ఆగ్రహంతో ఉన్న వారిని తన ప్రసంగంతో దారికి తెచ్చుకోవాలని ప్రధాని మోడీ ఎంతో ప్రయత్నించారు. భావోద్వేగపూరిత సంభాషణలతో స్పీచ్‌ను కొనసాగించారు. అయితే, ప్రజలు, మేధావులు మోడీ నోటివెంట వినాలనుకొన్నది సెంటిమెంట్ స్పీచ్ కాదు. 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని ఎందుకు, ఏ పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందన్న దానిపైనే అందరి ఆసక్తి నెలకొంది. అయితే, తన ప్రసంగంలో ఆ విషయాన్నే మోడీ దాటవేశారు. 'ట్రంప్ వాణిజ్య బెదిరింపుల వ్యాఖ్యల'పై కూడా ఆయన స్పందించలేదు. దీంతో మోడీ వైఖరిపై అందరూ మండిపడ్డారు. ప్రసంగం నిస్తేజంగా ఓ ప్రహసనంలా సాగిందని ధ్వజమెత్తారు. జాతినుద్దేశించి మాట్లాడటం పార్లమెంట్ సమావేశాలకు ప్రత్యామ్నాయం కాదని, బాధ్యతల నుంచి ప్రధాని తప్పించుకోలేరని ప్రముఖ జర్నలిస్ట్ రాజు పార్లేకర్ వంటి వారు బహిరంగంగానే విమర్శించారు. 'ట్రంప్ వాణిజ్య వ్యాఖ్యల'పై తన ప్రసంగంలో ఒక్కమాట కూడా ప్రధాని ఎత్తలేదు. అయితే, ప్రసంగం అయ్యాక.. అమెరికాతో చర్చల్లో వాణిజ్యం ప్రస్తావనే రాలేదంటూ కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఓ మొక్కుబడి ప్రకటనను విడుదల చేశాయి. దీంతో నెటిజన్లు మరింతగా మండిపడ్డారు. మొత్తంగా తన ప్రసంగం కూడా ప్రభావం చూపలేదని గ్రహించిన ప్రధాని మోడీ మంగళవారం పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించి జవాన్లతో ముచ్చటించారు. పనిలోపనిగా సైనికుల్లో ధైర్యాన్ని నింపేలా ప్రసంగించారు. భారత ఆడపడుచుల సిందూరం తుడిచిన వారి నట్టింట్లోకి వెళ్లి మరీ నాశనం చేశామంటూ మాట్లాడారు. భారత్‌ను, ప్రజలను రక్షించుకోవడానికి ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకొంటామన్నారు. ఐతే, ఈ పర్యటన కూడా బెడిసికొట్టినట్టే కనిపిస్తోంది. జవాన్లతో మోడీ చేసిన వ్యాఖ్యలపై కూడా నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. 'పహల్గాం మహిళల సిందూరాన్ని దూరం చేసిన ఉగ్రవాదులను, వారిని ఎగదోసిన పాక్‌ను విడిచిపెట్టడమేనా మీరు చెప్తున్న ఆ పెద్ద నిర్ణయం' అంటూ నెటిజన్లు మోడీ వీడియోను ట్యాగ్ చేస్తూ ఎద్దేవా చేస్తున్నారు. యుద్ధానికి ముందు లేదా యుద్ధం జరుగుతున్నప్పుడు నాయకుడు అనే వాడు సైన్యంలో ధైర్యాన్ని నూరిపోయడం చూశాంగానీ, యుద్ధం పూర్తయ్యాక వెళ్లడమేంటని మోడీని ఉద్దేశిస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. లైవ్ స్ట్రీమింగ్, యూట్యూబ్, ఎఫ్‌బీ, ఎక్స్ లైవ్ వీడియోల్లో మోడీ ప్రసంగాల కు వ్యూయర్‌షిప్ భారీగా తగ్గింది. మరోవైపు, 'కాల్పుల విరమణ' నిర్ణయంపై నెటిజన్లు మోడీ సర్కారుపై విమర్శలు చేయడం .. ఇంతలో 'మాదే విజయమ'ని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించటం జరిగిపోయాయి. పాక్ సైనికులు మిఠాయిలు పంచుకొంటూ సంబురాలు చేసుకొన్న వీడియోలు వైరల్‌గా
మారాయి. దీంతో మోడీ ప్రభుత్వంపై విమర్శల తీవ్రత మరింత పెరిగింది. ఇంటా బయటా ముప్పేట దాడి
పెరుగుతుండటం, ఇంతలోనే 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని పక్కనబెట్టి
సరిహద్దుల్లో పాక్ మళ్లీ డ్రోన్ల దాడులతో కవ్వింపుల కు పాల్పడుతుండటంతో ఎన్డీయే ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అయ్యింది. డ్యామేజీ కంట్రోల్ చేసుకోకుంటే
పరిస్థితి చేజారే ప్రమాదమున్నదని గ్రహించిన ప్రధాని మోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. అయితే, అంతకు ముందే లైన్‌లోని వచ్చిన ట్రంప్.. వాణిజ్యం ఆపేస్తానని బెదిరించడంతోనే భారత్-పాక్ కాల్పుల విరమణకు ఒప్పుకొన్నాయని బాంబు పేల్చారు. దీంతో మోడీ సర్కారు తీవ్ర ఇరకాటంలో పడింది.

మొత్తంగా 'కాల్పుల విరమణ' ప్రకటన, దాని తదనంతర పరిణామాలపై ప్రధాని మోడీ ఆత్మరక్షణలో పడి ఇమేజ్ మేకోవర్ కోసం ప్రయత్నిస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆ ప్రయత్నాలు కూడా విఫలమవుతున్నాయని చెప్తున్నారు. రాబోవు రోజులలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాలి.

## శ్రీ శివరామ నంద సరస్వతి స్వామిని కలిసిన బద్వేలు సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



శ్రీ శ్రీ శ్రీ శివరామానంద సరస్వతి స్వామి ( బద్వేల్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివరామకృష్ణ రావు ) వారిని బద్వేల్ మండలము బద్వేల్ మున్సిపాలిటీకి చెందిన సర్పంచులు, మాజీ సర్పంచులు, బద్వేల్ మండల ఉపాధ్యక్షులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డ్ ఇన్చార్జులు, తదితరులు బుధవారం పోరుమామిళ్ళ వారి నివాసం నందు మర్యాదపూర్వకముగా కలిసి స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగినది. ఈ సందర్భముగా బద్వేల్ నియోజకవర్గ రాజకీయ స్థితిగతుల గురించి కూడా స్వామివారికి వివరించడం జరిగినదిl శ్రీ శ్రీ శ్రీ శివరామానంద సరస్వతి స్వామి వారిని బద్వేల్ మండలము మరియు బద్వేల్ మున్సిపాలిటీకి చెందిన సర్పంచులు, మాజీ సర్పంచులు, బద్వేల్ మండల ఉపాధ్యక్షులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డ్ ఇన్చార్జులు, తదితరులు పోరుమామిళ్ళ వారి నివాసం నందు మర్యాదపూర్వకముగా కలిసి స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగినది. ఈ సందర్భముగా బద్వేల్ నియోజకవర్గ రాజకీయ స్థితిగతుల గురించి కూడా స్వామివారికి వివరించడం జరిగినది

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వార్షికోత్సవంలో పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి సతీమణి తులసిమ్మ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గ పోరుమామిళ్ల రంగసముద్రం పంచాయతీలోని టీటీడీ కళ్యాణ మండపం సమీపంలో వెలిసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ వారి దేవాలయ దేశము వార్షికోత్సవం పురస్కరించుకుని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి సతీమణి తులసిమ్మ పట్టు వస్త్రాలు సమర్పించారు అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి , రంగసముద్రం వైస్ సర్పంచ్ రుద్రవరం ప్రసాద్ జగన్మోహన్ ఆచారి, శ్రీనివాసులు ఆచారి, బాలుడు ఆచారి, ఆలయ కమిటీ సభ్యులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ! ఏమైందమ్మా ఇల్లు!

**ఉదయం న్యూస్ వనపర్తి**

ప్రపంచంలోనే అతిపెద్ద భారతదేశం ప్రజాస్వామిక భారతదేశంలో అనేక రాష్ట్రాలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం లో భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు కాలం గడిచినా కూడా ఇప్పటికీ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కూడు. గూడు. గుడ్డ. దిక్కు లేదు. ఏ ప్రభుత్వం వచ్చినా మాయ మాటలు గారడి కథలు చెప్పి ఓట్ల దండుకొని అధికారంలోకి రావడం తప్ప పేద ప్రజలకు కనీస అవసరాలలో ముఖ్యమైన గృహ నిర్మాణం సొంత ఇంటి కల నెరవేర్చలేకపోవడం మన దౌర్భాగ్యం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 12 సంవత్సరాల కాలం అయినా కూడా గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అత్యాశకే గురయ్యారు.

ప్రస్తుతం సొంత ఇంటి కల నెరవేరుస్తామని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు నిర్మిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణానికి గుండు సున్నా చూపిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు కూడా పేద ప్రజలకు గృహ నిర్మాణాన్ని సొంత ఇంటి కల నెరవేర్చలేకపోవడంలో ఘోరంగా విఫలమైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో కొన్ని లక్షల కోట్ల మంది పేద ప్రజలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గృహ నిర్మాణం చేపడుతున్నాడని ప్రధానమంత్రి గృహ నిర్మాణం పథకం కింద తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని అట్టి నిధులను అడ్డగోలుగా రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని ఆయన ఆరోపించారు. 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటి స్థలం కలిగిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిందని ఆ తర్వాత గృహ నిర్మాణ పథకానికి తూట్లు పొడుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తులలో దాదాపు 50 లక్షల దరఖాస్తులు ప్రజలు ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం చేతకాక ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ మొక్కుబడిగా గ్రామాలలో ఒక్కరు లేదా ఇద్దరికి మాత్రమే ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు మొదటి విడత లో ప్రతి మండలంలో కేవలం ఒక గ్రామం మాత్రమే ఎంపిక చేసి ఆ గ్రామంలో కూడా ఒకరిద్దరు లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసిందని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఒకటి తర్వాత ప్రభుత్వం మాట మార్చిందని అన్నారు. ఎల్1. ఎల్ 2. ఎల్ 3. మూడు దశల్లో లబ్ధిదారులను ఎంపిక చేయడంలో అంతర్యం ఏముందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎల్ 1 కింద ఎంపికైన లబ్ధిదారులకు ఇప్పటివరకు బిల్లులు ఇవ్వకుండా



నిర్మాణాలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆయన ఆరోపించారు. ఎల్ 1 కింద ఇంటి స్థలం కలిగిన ఇల్లు లేని లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అదేవిధంగా ఎల్ 2 కింద ఇల్లు ఇంటి స్థలం లేని లబ్ధిదారులను గుర్తించింది. అదేవిధంగా ఎల్ 3 లో పక్కా ఇల్లు కలిగిన లబ్ధిదారులు ఇంటి స్థలం కలిగిన లబ్ధిదారులు బ్యాంకుల్లో 50 వేల రుణం అప్పు ఉన్న లబ్ధిదారులు అదేవిధంగా ద్విచక్ర వాహనం రెండున్నర ఎకరాల భూమి ట్రాక్టర్. కార్లు కలిగిన లబ్ధిదారులను గుర్తించారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఈ విషయం చెప్పకుండా ఎన్నికల తర్వాత దొంగ నాటకాలకు చెరలేపుతుందని బిజెపి నాయకుడు మున్నూరు రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. ఎలాంటి కొర్రీలు కండిషన్లు లేకుండా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయలేక ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను గమనించి కేవలం మొక్కుబడిగా ఈ పథకాన్ని ఎక్కడో ఒకచోట కొంతమందికి మాత్రమే లబ్ధి చేకూరే విధంగా అమలు చేస్తుందని అన్నారు. అంతేకాక 400 చదరపు గజాల కంటే తక్కువ 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణం గల ఇంటి స్థలం ఉన్న లబ్ధిదారులు ఈ పథకానికి అర్హత లేదని కేవలం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న లబ్ధిదారులకే ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెప్పడం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్నది ముందే వర్షాకాలం ఈదురు గాలులు భయంకరమైన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ నిరుపేద కుటుంబాల చెందిన లబ్ధిదారులు పూరి గుడిసెల్లో మట్టి మిద్దెలలో బిక్కు బిక్కు మని కాలం వెలదీస్తున్నారు. అలాంటి లబ్ధిదారులకు ఇంద్రమ్మ పథకంలో ఎంపిక చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీలోని నాయకులకు కార్యకర్తలకు ఈ పథకంలో చోటు కల్పించిందని బిజెపి నాయకుడు మున్నూరు రవీందర్ ఆవేదన చేశారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయకుండా అధికార కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీల పేరుతో ఆ పార్టీ నాయకులకే ఈ పథకం అప్పజెప్పిందని అయినా కూడా ఈ పథకం అబ్బాస్ పాలవుతుందని అన్నారు. ఇప్పటివరకు మొదటి విడత ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో లబ్ధిదారులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదని ఇల్లు నిర్మించిన కూడా బిల్లు రాలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మున్నూరు రవీందర్ ఆరోపించారు. కేవలం ప్రతి నియోజకవర్గంలో కుంటి సాకు చెప్పుకోవడానికి మాడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణాన్ని నిర్మించింది అని అలాంటి మోడల్ హౌస్ పేద ప్రజలకు ప్రభుత్వమే సొంతంగా నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా సిమెంటు. ఇనుము. ఇసుక. కంకర. ఇటుక ధరలతో ప్రజలు ఇంద్రమ్మ ఇల్లు నిర్మించుకోలేకపోతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిజంగా చిత్తశుద్ధి ఉంటే స్వయంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రతి ఒక్కరికి నిర్మించి ఇవ్వాలని అప్పుడే ప్రభుత్వం చిత్తశుద్ధి బయటపడుతుందని ఆయన డిమాండ్ చేశారు. కేవలం భారతీయ జనతా పార్టీ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రధాని ఆవాస్ యోజన పథకం అద్భుతంగా అన్ని రాష్ట్రాల్లో అమలవుతుందని ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అన్ని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఆ నిధులను తెలంగాణ రాష్ట్రం పక్కదారి పట్టిస్తూ పేద ప్రజలకు గృహ నిర్మాణం లేకుండా గుడ్డిగా మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇప్పటివరకు మొదటి విడత ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక లో 71 వేల నిర్మిస్తున్నట్లు ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది అయినా ఈ పథకం

ముందుకు సాగడం లేదని ఆయన అన్నారు. మే 12, 2025 సంవత్సరం నాటికి రెండో విడతల అభ్యర్థుల జాబితాను ప్రభుత్వం ప్రకటిస్తుందని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు రెండో విడత లబ్ధిదారుల జాబితా ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కేవలం ఈ ప్రభుత్వం ఆలయాపన కోసం అధికారం కోసం ప్రజలను మభ్యపెడుతూ మాయమాటలతో గారడి చేస్తుందని బిజెపి నాయకుడు మున్నూరు రవీందర్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్

**న్యూ ఢిల్లీ, ఉదయం న్యూస్**



రాష్ట్రపతి భవన్ లో బుధవారం సుప్రీం కోర్టు 52వ ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రమాణం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ గవాయ్‌తో ప్రమాణం చేయించారు.

ఈ ప్రమాణస్వీకార కార్యక్ర మానికి ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, గవర్నర్లు తదితరులు హాజరయ్యారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన రెండో దళిత వ్యక్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్ రికార్డులకెక్కారు.

జస్టిస్ గవాయ్ 1960 నవంబర్ 24వ తేదీన మహారాష్ట్రలోని అమరా వతిలో జన్మించారు. 1985 లో లా ప్రాక్టీస్ ప్రారంభించిన తర్వాత, భోసలే వంటి సీనియర్ న్యాయవాదుల తో కలిసి పనిచేశారు.

అనతికాలంలోనే స్వతంత్రంగా ప్రాక్టీస్ చేయడం ప్రారంభించారు. ఆయన మునిసిపల్ కార్పొరేషన్లు, విశ్వవిద్యాలయాలు కార్పొరేషన్లకు స్టాండింగ్ కౌన్సిల్‌గా కూడా పనిచేశారు.



## పాదదర్శకంగా కానిస్టేబుళ్ల బదిలీ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

**ఉదయం న్యూస్ వనపర్తి**

పనిచేసే చోట ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలి. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సాధారణమే29 మంది కానిస్టేబుళ్లలకు కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు జారీచేసిన ఎస్పీసాధారణ బదిలీలలో భాగంగా వనపర్తి జిల్లాలో వివిధ పోలీస్టేషన్ల నందు పనిచేస్తూ 5 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకున్న 29 మందికానిస్టేబుళ్లకు సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మీరు కోరుకున్న చోటుకు పోస్టింగ్ ఇచ్చాం అధికారుల అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని అనుభవాన్ని ఉపయోగించి పోలీసు సేవలు ప్రజలకు అందించాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో వివిధ పోలీస్టేషన్ల నందు పని చేస్తూ సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన అనుభవం ఉన్నదని, కష్టమైన పరిస్థితుల్లో కూడా ఉద్యోగం నిర్వహించి కానిస్టేబుళ్ళు మీ యొక్క పూర్తిస్థాయి అనుభవాన్ని ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌజ్ అధికారి గారికి, జూనియర్స్ కు, తోటి సిబ్బందికి పనిలో సలహాలు ఇస్తూ ఆదర్శంగా ఉండాలని తెలిపారు. స్టేషన్ పరిధిలో జరిగే అసాంఘిక ,సంఘ వ్యతిరేక కార్యకలాపాలు గుర్తించి నిరోధించడంలో కృషి చేయడంలో ముందుండాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సాదారణం అని అన్నారు. మంచి ఆహార అలవాట్లు కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయడం, యోగ చేయడం లాంటి అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వర రావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు,, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పె క్టర్, నరేష్, సూపరింటెంట్, ఇంతియాజ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ప్రెస్ క్లబ్ భవనం అప్పగించాలని వినతి

**జీసీసీ చైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్ ను కలిసిన ఎపిడబ్ల్యుజెఎఫ్ సభ్యులు.**

**(అరకులోయ ఉదయం న్యూస్)**



అరకులోయ నూతనంగా ఎన్నికైన ఏపీడబ్ల్యూజె ఎఫ్ అరకులోయ మండల కమిటీ సభ్యులు బుధవారం రాష్ట్ర జిసిసి ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ను పాడేరు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గ సభ్యులకు ఆయన శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో టిడిపి ప్రభుత్వం హయాంలో నిర్మించిన అరకులోయ ప్రెస్ క్లబ్ భవనం ప్రారంభించి అప్పగించాలని కోరారు.ప్రెస్ క్లబ్ భవనం నిర్మించిన 10ఏళ్లు కావస్తున్న నేటి ప్రారంభించలేదని దీంతో ఆర్డబ్ల్యూఎస్,ఇంజనీరింగ్ అధికారులు భవనాన్ని వినియోగించుకుంటున్నారని తెలిపారు.తమరు చొరవ తీసుకోని సమస్య పరిష్కరించి ప్రెస్ క్లబ్ భవనం అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించి ప్రెస్ క్లబ్ భవనాన్ని అప్పగించేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుజెఎఫ్ కార్యదర్శి వంతల డేవిడ్,మండల అధ్యక్షుడు బిమిడి త్రినాద్,సహాయ కార్యదర్శి రామునాయుడు, కోశాధికారి కె సింహాద్రి, ప్రధాన కార్యదర్శి కె సింహాచలం,కె రామన్న పాల్గొన్నారు.

## తల్లిదండ్రులకు అవగాహన

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ పట్టణంలోని 11 వ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం కిషోర బాలికలకు బాలల యొక్క హక్కులు, చట్టాలు, పోక్సో చట్టం గురించి అంగన్వాడి వర్కర్ బద్రుణ్,మహిళా పోలీస్ వరలక్ష్మి, అవగాహన కల్పించారు. పోక్సో చట్టం, బాలల ప్రాథమిక హక్కులు చట్టాల గురించి వారు తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి కూడా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మరియమ్మ, జ్యోతి,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి నూతన డిప్యూటీ ఈవో నియామకం

**ఉదయం న్యూస్ తిరుపతి జిల్లా ప్రతినిధి**



శ్రీ పద్మావతి అమ్మవారు ఆలయానికి నూతన డిప్యూటీవో బాధ్యతలు స్వీకరించారుటిటిడి లో భారీగా డిప్యూటీ ఈ.ఓ లను బదిలీలు చేసిన విషయం విదితమే.ఈ క్రమంలో తిరుచానూరు శ్రీ పద్మావతి నూతన డిప్యూటీ ఈవోగా పి హరిన్ద్రనాథ్ బుధవారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా హరిన్ద్రనాథ్ మాట్లాడుతూ శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి డిప్యూటీ ఈఓ గా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. శ్రీ పద్మావతి అమ్మవారి దయ వల్లే బాధ్యతలు చేపట్టగలిగానని అన్నారు. భక్తులు సంతృప్తికరమైన దర్శనం చేసుకోవడానికి తగిన విధంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఆగమ శాస్త్రనుసారం అమ్మవారికి కైంకర్యాలు జరిగే విధంగా చర్యలు చేపడతానని అన్నారు. కాగా నూతన డిప్యూటీ ఈవో గతంలో తిరుమల ఆర్ -2 లో తమ సేవలను అందించారు. ప్రస్తుతం ఉన్న డిప్యూటీ ఈఓ గోవిందరాజన్ తన మాతృ శాఖ అయిన హెచ్ఆర్ సర్వీస్ లకు వెళ్ళారు

## గజ ఈతగాళ్లు, గ్రామస్తులు మరియు ఫైర్ డిపార్ట్మెంట్ వారి సహాయంతో గాలింపు చర్యలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఈరోజు అనగా మధ్యాహ్నం సుమారు మధ్యాహ్నం 02:00 గంటల సమయంలో వేసవి సెలవులకు తమ అవ్వ గారి ఊరు అయిన మల్లెపల్లికి వచ్చిన ఐదు మంది పిల్లలైన 1). చరణ్, వయసు 15 సంవత్సరములు, తండ్రి సుబ్బయ్య భోదనం గ్రామం, ఆళ్లగడ్డ, 2). పార్థు, వయసు 12 సంవత్సరంలు, తండ్రి సుబ్బయ్య, బోధనం, ఆళ్లగడ్డ, 3).హర్ష, వయసు 12 సంవత్సరాలు, తండ్రి రామకృష్ణ, ఉప్పలపాడు, జమ్మలమడుగు,4)

. దీక్షిత్, వయసు 12 సంవత్సరములు, తండ్రి గంగాధర్, మల్లేపల్లి గ్రామం, %దీ% . మఠం మండలం, 5). తరుణ్ యాదవ్, వయస్సు 10 సంవత్సరములు, తండ్రి నారాయణ, మల్లెరు కొట్టాలు, శ్రీ అవధూత కాశినాయన మండలం అనువారు మల్లేపల్లి చెరువు నందు ఈతకు దిగి గల్లంతయినట్టు, సదరు పిల్లల బట్టలు మరియు చెప్పులు చెరువు ఒడ్డున ఉన్నట్లు రాబడిన సమాచారం మేరకు రాజశ్రీ మైదుకూరు %ాణూా% గారు, రాజశ్రీ బి. మఠం %ా×% సార్ గారు, గజ ఈతగాళ్లు, గ్రామస్తులు మరియు ఫైర్ డిపార్ట్మెంట్ వారి సహాయంతో గాలింపు చర్యలు చేపడుతున్నారు.

## తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు. సహకారంతో కరెంట్ లైన్ పూర్తి చేయడం జరిగింది

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి గ్రామం మేజర్ పంచాయతీ ఓల్డ్ ఎస్సీ కాలనీలో చక్రపాణి థియేటర్ దగ్గర నందిగాల్ల సుధాకర్. శ్యామల వారి లైనుకు 30 సంవత్సరాల నుండి కరెంటు లైన్ లేదు చాగలమరి పెద్దాయన %MS% అన్సర్ బాషా గారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు. సహకారంతో కరెంట్ లైన్ పూర్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి SC నాయకులు చెంచుగాళ్ల జోసెఫ్ 219 బూత్ ఇంచార్జ్ నర్సి గల ప్రకాష్ 222 బూత్ ఇంచార్జ్ రాజేష్ MRPS జిల్లా ఉపాధ్యక్షులు రంగగాళ్ళ వేణుగోపాల్ మాదిగ యువ నాయకుడు చెంచుగల ప్రశాంత్. బాల ఓబయ్య. సతీష్. విజయ్. కొండుగాళ్ళ ఎరన్న. నందిగాల బాలస్వామిజయన్న. తదితరులు పాల్గొనడం జరిగింది కాలనీ మహిళలు పెద్దాయనకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది

## ఉరుసు మహోత్సవాన్ని

**ఉదయం న్యూస్ చాగలమర్రి**




చాగలమర్రిలో దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవాన్ని మే 18న నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ సభ్యులు మౌలాలి, హనీఫ్ తెలిపారు. అందులో భాగంగా 17న ఒంటెద్దు బండలాగుడు పందెం, ఉరుసు రోజున 6 పళ్ల ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భక్తులకు రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.

# వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి.



**ఉదయం న్యూస్ వనపర్తి.**

పెద్ద మందడి మండలం, అమ్మాపల్లి బండకాడిపల్లి తండా కి చెందిన జరిగిన పాత్లవత్ గోవిందు నాయక్ కుమారుడు శ్రీను నాయక్ %ఁ% లావణ్య వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్ద మందడి గ్రామానికి చెందిన కడుకుంట్ల ఆంజనేయులు కుమారుడు వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట పెద్ద మందడి మండల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నార.



## కౌలు రైతులకు అవగాహన కార్యక్రమం

ఈ రోజు చాగలమర్రి మండలంలోని గొడిగనూరు మరియు డి.వనిపెంట గ్రామాలలో పంట సాగు హక్కు పత్రాల గురించి కౌలు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి గారు మాట్లాడుతూ కౌలు కార్డులు యొక్క ప్రాముఖ్యత వాటి ఉపయోగాలు కౌలు కార్డులు పొందడం వలన వచ్చు పథకాల గురించి వివరించారు. కౌలు కార్డుల వలన బ్యాంకు రుణం కూడా పొందవచ్చునని దీని వలన భూ యజమానికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. పంట సాగు హక్కు పత్రాల కొరకు స్థానిక వి.ఆర్.ఒ ను సంప్రదించి ఆధార్,పొలం పాస్ పుస్తకం మరియు భూ యజమాని ఆధార్ మరియు పొలం కౌలు అగ్రిమెంట్ ఇచ్చి పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఇతర రైతులు పాల్గొన్నారు. ఇట్లుమండల వ్యవసాయ అధికారిచాగలమర్రి.

## 2వ రోజు ఎస్టిమేట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



రెండో వ రోజూ విజయవాడ నగరంలో బుధవారం రాష్ట్ర స్థాయి అంచనాల కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్ వేగుల జోగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే, అంచనాల కమిటీ సభ్యురాలు భూమా అఖిలప్రియ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పలు ప్రణాళికలు, అంచనాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆర్థిక అంశాలతో పాటు, బడ్జెట్ తదితర అంశాలను ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్, సభ్యులు చర్చించారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు కూడా పలు కీలక అంశాలను ఈ కమిటీలో చర్చించారు.

## మిరియం గురవయ్యను పరామర్శించిన దారపనేని బ్రదర్స్

**ఉదయం, కనిగిరి - ప్రతినిధి**



కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పోతవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మిరియం గురవయ్య ఇటీవల గుండెపోటు వ్యాధితో బాధపడుతూ ఒంగోలు కిమ్స్ కార్పొరేట్ హాస్పటల్లో మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగివచ్చారు. బుధవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ , తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్ధన్ రావు మిరియం గురవయ్యను పరామర్శించి సోదరుడు మిరియం సుబ్బరాయుడును యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దారపనేని గురవయ్యతో ఆరోగ్యం పై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. నాగినేని రమేష్ బాబు, చెనికల చిన మాల కొండయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, కొండయ్య (కరణం ) మానం మల్లికార్జునరావు, ధనియాల తిరుపతయ్య మిరియం గురవయ్యను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఈ నీరు తాగలేము బాబోయ్... సంజీవ నగర్ కాలనీవాసులు....

## పట్టించుకోని నగర పంచాయతీ అధికారులు.....



**బేతంచెర్ల, ఉదయం న్యూస్:**

ఈ నీరు తాగలేము బాబోయ్ అనీ బేతంచర్ల పట్టణంలోని సంజీవ్ నగర్ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంజీనగర్ కాలనీల్లోని టైలర్ ఆనంద్ ఇంటి సమీపాన 150 కుటుంబాలకు ఉన్న నగర పంచాయతీ కొళాయిలకు నెల రోజులకు పైగా మురుగునీరు వస్తున్న నగర పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు బుధవారం తెలిపారు. ఇదే కాకుండా కాలనీలోని పలు నీటి కొళాయిలకు మరో నేరు వస్తుందని కాలనీలో ప్రజలు మురుగునీరు తాగి జబ్బుల బారిన పడ్డారని కాలనీకి చెందిన ఎర్రగుంట్ల రాజు, నిరంజన్,కిరణ్ , రంగనాయకులు,నాగరాజు, రమేష్ ,వల్లంపాడు మధు, శ్రీనివాసులు, రమణ ఆవేదన వ్యక్తం చేశారు. పైపులైన్ డ్రైనేజీ కాలువ కింద ఉండడంతో మురుగునీరు అందులోకి వెళ్తుందని తెలిపారు. డ్రైనేజీ కాలువ దెబ్బతిని మురుగునీరు అందులోకి వెళు తుందని పలుమార్లు నగర పంచాయతీ అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు మురుగునీరు తాగడం వల్ల కాలనీలోని చిన్నారులు, వృద్ధులు, పలువురు మహిళలు జబ్బుల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారని, ఇప్పటికైనా డ్రైనేజీ కాలువ దెబ్బతిన్నపైప్ లైన్ మరమ్మతు పనులు చేపట్టాలని లేకపోతే నగర పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని కాలనీవాసులు హెచ్చరించారు.

# 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం 26వేల సాధనకై మే 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

## ఏఐటీయూసీ,సిఐటియు నేతల పిలుపు.

**ఉదయం న్యూస్ :దేవనకొండ మే 14**



కార్మికులకు శాపంగా మారిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు ఎస్.ఎమ్. యూసుఫ్ భాష, ఎఐటియుసి జిల్లా నాయకులు ఎం.నరసరావు లు పిలుపునిచ్చారు. బుధవారం మే 20వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ, సీఐటీయూ కార్మిక సంఘాల సమావేశం స్థానిక అయ్యప్ప దేవాలయ ఆవరణలో సిఐటియు మండల కార్యదర్శి ఎమ్. అశోక్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ...దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను నేడు లేబర్ కోడ్స్ గా మార్చి పెట్టుబడిదారులకు కార్మికుల శ్రమను దోచిపెడుతున్నారని లేబర్ కోడ్స్ రద్దుచేసి, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ఓల్డ్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని 12వ పిఆర్సి అమలు చేయాలని ప్రధాన డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాల నిర్వహిస్తున్నటువంటి మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను చట్టాలను తుంగలో తొక్కుతున్నాడని, దేశంలో కార్మికుల శ్రమతో సంపాదించిన దేశ ఆర్థిక సంపదను కార్పొరేట్లకు బానిసలుగా చేస్తున్నాడని ఆయన విమర్శించారు.. దేశానికి వెన్నెముకగా ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని తన రాజకీయ ఆర్థిక మిత్రులైన ఆదాని, అంబానీలకు కట్టబెడుతూ ప్రవేట్ పరం చేస్తున్నాడని ఇలాంటి వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలని ఆయన అన్నారు .. దేశంలో కోట్లాది మంది అసంఘటితరంగ కార్మికులు, స్కీమ్ కార్మికులు కనీస వేతనాలకు దూరంగా కష్టపడి శ్రమ చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల్లో సంక్షేమ పతకాలు ప్రజలకు అందించడంలో కీలక పోలిక పోషిస్తున్నారని అలాంటి వారికి వేతనాలు పెంచడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు.. తక్షణమే నెలకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. ఆశ, అంగన్వాడీ మధ్యాహ్న భోజన పథకం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.ఆటో, హమాలీ, భవనిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు పాటుపడాలన్నారు.. దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20వ తారీకున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులు ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు మాభాష రవికుమార్ రాజశేఖర్ శ్రీనివాసులు ఆటో మల్లికార్జున రామాంజనేయులు శేఖర్ వీరస్వామి నాగరాజు వీరాంజనేయులు వీరేంద్ర పెద్దరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ:

**ఉదయం న్యూస్ వనపర్తి**



రావుల గిరిధర్ ఐపీఎస్ ఎస్పీ కార్యాలయం ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా ఎస్పీ

తమ వ్యక్తిగతమైన కారణాలవల్లగాని, కుటుంబ కలహాల వల్లగాని, ఇతరుల చేత బాధించబడినా,మరే కారణాల వల్లగాని బాధితులు నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్ లో గాని, తమకు గాని వచ్చి ఫిర్యాదు చేయాలేగాని విధినిర్వహణలలో ఉన్న ప్రభుత్వ అధికారుల ముందు, ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆత్మహత్యకు పాల్పడే ప్రయత్నాలు చేసినా, బెదిరింపులకు పాల్పడినా వారిపై కేసు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలియజేసారు.మేనమామ, సోదరుడి నుండి ప్రాణహాని ఉందని, తనకు రావలసిన ఆస్తులను ఇప్పించాలని కోరుతూ పోలీసులకు సంబంధం లేని విషయంలో, బెదిరించే నెపంతో జంగాలగుట్టకు చెందిన శిరువాటి శంకర్ తన భార్య ముగ్గరు పిల్లలపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన ఘటనను జిల్లా పోలీస్ అధికారి ఉదహరిస్తూ పోలీస్ అధికారులకు సంబంధంలేని విషయంలో, జిల్లా పోలీసు కార్యాలయం ముందు న్యూసెన్స్ చేసినందుకు వారిపై కేసు నమోదు చేసినట్లు తెలియ జేసారు. ఇక మీదట ప్రభుత్వ కార్యాలయాల ముందు, ప్రభుత్వ అధికారుల ముందు ఇలా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే ఆ సన్నివేశాన్ని వీడియో చిత్రీకరణ చేసి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది.

ఈ విషయాన్ని గ్రహించి తమ తమ న్యాయపరమైన సమస్యలను, ఫిర్యాదులను ప్రజలు పోలీసువారి వద్దకు నేరుగా వచ్చి న్యాయపరంగా, చట్టపరంగా పరిష్కరించుకోవాలి గాని అధికారులకు, వారి విధులకు ఆటంకం కలిగించవద్దని జిల్లా ఎస్పీ తెలిపారు.

## మారుమూల గ్రామాలకు, తీర్థయాత్ర, దూర ప్రాంతాలకు బస్సులు వేయాలి. అందుకు అనుగుణంగా చరిత్ర కలిగిన వనపర్తి బస్ డిపోలో బస్సుల సంఖ్య పెంచండి. అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ఈరోజు బస్సు డిపో సందర్శించిన అఖిలపక్ష ఐక్యవేదిక, డిపో మేనేజర్ కి వినతిపత్రం ఇస్తూ ,అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, దూర ప్రాంతాలకు, మారుమూల ప్రాంతాలకు మరియు పుణ్యక్షేత్రాలైన యాదగిరిగుట్ట, మంత్రాలయం, శ్రీశైలం, తిరుపతి లకు వెంటనే బస్సులు వేయాలని, మాజీ ఎమ్మెల్యేల గ్రామాలకు జయరాములు వారి గ్రామం గుమ్మడం కు మరియు బాలకృష్ణయ్య గ్రామం చిట్యాల పెద్దమందడి మీదుగా మహబూబ్నగర్, హైదరాబాద్ బస్సులు నడుపాలని, పాత బస్టాండు నిర్మాణం చేయించి, మరియు మారుమూల గ్రామాలకు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. స్క్రాప్ బస్సులో స్థానంలో 20 బస్సులు వచ్చాయని అవి సరిపోక మరో 25 బస్సులు డిపోకు అవసరమని వెంటనే తెప్పించాలని ఎమ్మెల్యే మేగారెడ్డి, కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్ గౌనికాడి యాదయ్య, రాజ్ కుమార్, మన్యం నాయక్, రాము యాదవ్, శివకుమార్, పుట్టపాక బాలు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యుత్తు సేవలు అందించాలి

**రాయచోటి, మే 14:(ఉదయం ప్రతినిధి)**



విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో 10, లక్షలతో రీ మోడల్ చేసిన ఎస్ఈ కార్యాలయాన్ని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మారుమూల గ్రామాలకు సైతం మెరుగైన విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. విద్యుత్ అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు.

విద్యుత్ అధికారులకు ఎటువంటి సమస్యలున్న వెంటనే తమకు తెలియజేసి పరిష్కరించుకోవచ్చునన్నారు. ప్రజల నుంచి ఎక్కడ కూడా లో-వోల్టేజ్ సమస్య ఫిర్యాదులు రాకూడదన్నారు. అతి త్వరలో మారుమూల గ్రామాలకు సైతం త్రీఫేస్ కరెంటు అందజేసి ప్రజల జీవనోపాదులు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నూతన అన్నమయ్య జిల్లా ఏర్పడిన సందర్భంగా రాయచోటి పట్టణంలో ఏపీఎస్పీడీసీఎల్ నూతన ఎస్ఈ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో నూతన ఎస్ఇ చాంబర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ఇ చంద్రశేఖర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని నారాయణ కళ్యాణ మండపంలో జరిగిన కౌశిక్ యాదవ్, బేబీ శ్రీ, మరియు అభి కన్వెన్షన్ హాల్లో జరిగిన జోష్నా రెడ్డి, సుబ్బారెడ్డిల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులకు పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గాలివీడు పట్టణం గలీటమ్మతిరుణాల సందర్భంగా గలీటమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం మంత్రివర్యులు భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గలీటమ్మ గుడికి చేరుకున్న ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజల కష్టాలు వింటూ.వినతులు స్వీకరిస్తూ ముందుకు వెళుతున్నారు.కలెక్టర్ కార్యాలయంలో మంత్రివర్యుల సమావేశం పూర్తయిన తర్వాత జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జులను మంత్రి స్వీకరించారు. ఈ సందర్భంగా బాధితులు సమర్పించిన ఆర్జీలను మంత్రి ఓపికగా విని వాటి పరిష్కారానికి వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. దీంతో ప్రజలు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి మండలం, ముసల్ రెడ్డి గారిపల్లెలో కాలభైరవస్వామి తిరుణాల సందర్భంగా డాక్టర్ షాంసుందర్ రెడ్డి సత్యసాయి డెంటల్ క్లినిక్ మరియు డాక్టర్ రెడ్డికీర్తి ల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి మంత్రివర్యులకు పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి మండలం, యండపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కాలభైరవ స్వామి తిరుణాల సందర్భంగా వడ్లతల గంగాధర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి విందు భోజనానికి హాజరయ్యారు.

# సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు

**విద్యా సంవత్సరానికి ముందే ఏర్పాట్లు**

**అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు**



హైదరాబాద్: సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎస్ రామకృష్ణారావు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. విద్యార్థులకు అందించే కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని ఆయన అన్నారు. మంగళవారం సచివాలయంలో సీఎస్ రామకృష్ణారావు అధ్యక్షతన రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ- వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. రాష్ట్రంలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ- వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ హాస్టల్స్ సౌకర్యాలపై చర్చించారు. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడ నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పేట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇక వారికి అందించే సరుకుల క్వాలిటీ విషయంలో ఎలాంటి రాజీపడొద్దని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, అందుకు తగ్గట్టుగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సీఎస్ రామకృష్ణారావు అధికారులకు సూచించారు.

## ఎపి సైనిక్ స్కూల్లో తెలంగాణ పిల్లలకు అవకాశం ఇవ్వాలి: పొన్నం



హైదరాబాద్: రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు- చేసే వరకు ఏపీలో తెలంగాణ పిల్లలకు స్థానికత్వం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్రం, ఏపీ సర్కార్ నిర్ణయంతో సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాసిన 20వేల మంది విద్యార్థులు నైరాశ్యంలో ఉన్నట్లు- తెలిపారు. దేశంలో దాదాపు అన్ని రాష్ట్రల్లో సైనిక్ స్కూళ్లు ఉన్నాయని, తెలంగాణలో తొందరగా ఏర్పాటు- చేయాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఆనాడే పివోకెను ఎందుకు స్వాధీనం చేసుకోలే

**మీడయా సమావేశంలో కాంగ్రెస్‌కు అసోం సిఎం ప్రశ్న**

గువాహటి: 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో ఘన విజయం సాధించినా.. పాక్ ఆక్రమిత కశ్మీర్ పీవోకేను ఎందుకు స్వాధీన పర్చుకోలేఓ కాంగ్రెస్ చెప్పాలని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మఅన్నారు. పాక్‌తో కాల్పుల విరమణ అంశంపై ప్రధాని మోదీని ప్రశ్నించే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని హిమంత బిశ్వ శర్మఅన్నారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో ఘన విజయం సాధించినా.. పాక్ ఆక్రమిత కశ్మీర్ పీవోకేను తిరిగి వశపరచుకునేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వెనకాడిందని ప్రశ్నించారు. 'చికెన్ నెక్ ఆఫ్ ఇండియా'గా పిలిచే సిలిగుడి కారిడార్‌ను కనీసం 100 మైళ్ల మేర అయినా ఎందుకు విస్తరించలేకపోయారని ప్రశ్నించారు. గువాహటిలో నిర్వహించిన మీడియా సమావేశంలో హిమంత బిశ్వ శర్మ మాట్లాడారు. ఒకవేళ ఇందిరాగాంధీ బతికి ఉంటే ఇవే ప్రశ్నలు ఆమెనే అడిగేవాడినని అన్నారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో భారత సైన్యం అఖండ విజయం సాధించింది. పీవోకేను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి గానీ, ఈశాన్య రాష్ట్రలను మిగతా భారతదేశానికి కలిపే 'చికెన్ నెక్'ను విస్తరించేందుకుగానీ, అదే సరైన సమయం. ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీ అప్పట్లో

ఆ పని ఎందుకు చేయలేదన్నారు. వివిధ దేశాల సరిహద్దులకు దగ్గరగా ఉండే ఈ వ్యూహాత్మక ప్రాంతాలను అప్పుడే భారత్ అధీనంలోకి తీసుకోవాల్సిందని బిశ్వశర్మ అన్నారు. తాజాగా పాకిస్థాన్‌తో కాల్పుల విరమణపై ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పేందుకు, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద నెట్‌వర్క్‌ను పూర్తిగా నాశనం చేసేందుకే ' ఆపరేషన్ సిందూర్' చేపట్టినట్లు- చెప్పారు. ఆ లక్ష్యం పూర్తయిందని, అందుకే పాక్‌తో కాల్పుల విరమణకు భారత్ అంగీకరించిందని తెలిపారు. ఉగ్రవాదులకు వత్తాసు పలికిన పాక్ సైన్యానికి కూడా భారత్ ఆర్మీ తగిన రీతిలో బదులిచ్చిందని పేర్కొన్నారు. భారత్ శక్తి ముందు నిలవలేమని భావించిన పాక్ కాళ్ల బేరానికి వచ్చిందని ఎద్దేవా చేశారు. ఇవన్నీ కనిపిస్తున్నా..మోడీని విమర్శించడం తగదన్నారు. వాస్తవాలు గుర్తించి మాట్లాడితే మంచిదన్నారు.

## ఉగ్రవాది అరెస్ట్ వార్త అబద్ధం: సైబర్ సెక్యూరిటీ

హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో ఓ ఉగ్రవాది పట్టుబడినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని సైబర్‌సెక్యూరిటీ ఖండించింది. ఇది ఫే÷- వార్త అని పేర్కొంది. ఉగ్రవాదిని భద్రతా బలగాలు అదుపులోకి తీసుకుంటున్న వీడియో చక్కర్లు కొడుతోంది. అయితే, దీనిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు స్పష్టత ఇచ్చారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది

ఫేక్ వీడియో అని ఫ్యాక్ట్ చెక్ ద్వారా నిర్ధరించారు. ఇటీవల శంషాబాద్ ఎయిర్ పోర్టులో మాక్ డ్రిల్ సందర్భంగా తీసిన వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని తెలిపారు. అధికారులు ధ్రువీకరించని నకిలీ వీడియోలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

# చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి











## గ్రూప్ ఫోటోలు దిగిన అందాల అతివలు

## లాడ్ బజార్‌లో షాపింగ్ చేసిన ముద్దుగుమ్మలు

హైదరాబాద్: ప్రపంచ సుందరీమణులు మంగళవారం సాయంతరి హైదరాబాద్ పాతబస్తీలో సందడి చేశారు. చార్మినార్ దగ్గర 109 దేశాల అందగత్తెలకు రెడ్ కార్పెట్ తో.. సంప్రదాయ అరబ్బీ మర్ఫా సంగీతంతో స్వాగతం పలికారు. చార్మినార్ అందాలను, చుట్టుపక్కల ప్రాంతాలను తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు. ఆ తర్వాత చార్మినార్ దగ్గర ప్రత్యేక ఫోటో షూట్‌నిర్వహించారు. లాడ్ బజార్ లోని తొమ్మిది ప్రముఖ దుకాణాల్లో ఈ సుందరీమణులు షాపింగ్ చేసారు. గాజులు, ముత్యాల హారాలు, ఇంకా అలంకరణ వస్తువులు కొనుగోలు చేయడమే కాక.. అక్కడే గాజులు తయారీ విధానాన్ని కూడా స్వయంగా వీరు పరిశీలించారు. నాలుగు గ్రూపులుగా విడిపోయి ఒక్కో గ్రూప్ రెండు షాప్ లలో షాపింగ్ చేసేలా ఏర్పాట్లు- చేశారు. అనంతరం చార్మినార్ నుంచి చౌమహల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. హెరిటేజ్ వాక్ కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ విధించారు. పహెల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాతబస్తీ వీధులన్నీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మదీనా, చార్మినార్, శాలిబండ, వొల్గా జంక్షన్, ఖిల్వత్ రోడ్లను పూర్తిగా క్లోజ్ చేశారు. ఇవాళ రాత్రి 11 వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

# ఆసుపత్రుల నిర్మాణంలో ఆలస్యం

**అధికారుల తీరుపై మండిపడ్డ కోమటిరెడ్డి**

**హైదరాబాద్:** సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం ఆలస్యం అవుతుండడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. కుంటిసాకులతో నిర్మాణాలను ఆలస్యం చేయడంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంట్రాక్టర్లతో పని చేయించడం కూడా రాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలపై మంత్రిసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులు వికాస్ రాజ్, హరి చందన, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సనత్ నగర్ లో ఆస్పత్రిని జూన్ 2వ తేదీన ప్రారంభించాలని తెలంగాణ ప్రభుత్వం టార్గెట్ గా పెట్టుకున్నా.. పనులు ఎందుకు వేగంగా కొనసాగడం లేదని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఎప్పటి వరకు 5 సూపర్ స్పెషాలిటీ- ఆసుపత్రులు నిర్మాణం పూర్తి చేస్తారో టెక్నికల్ గా అంచనా వేసి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక, ఆసుపత్రులకు సంబంధించిన నిర్మాణ పనులను ఆర్ అండ్ బీ, వైద్య పరికారాలను వైద్యారోగ్య శాఖ ఎస్టిమేట్ వేసుకోవాలని సూచించారు. ప్రతీవారం ఆసుపత్రుల నిర్మాణ పురోగతిపై సమీక్ష చేయాలని మంత్రి కోమటిరెడ్డి నిర్ణయం తీసుకున్నారు.



## రేపటినుంచి సిఫారసు లేఖలకు అనుమతి

**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి**

**తిరుమల:** తిరుమలలో గురువారం నుంచి వీఐపీ సిఫారసు లేఖలు స్వీకరిస్తామని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. తెలుగురాష్ట్రల ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలపై 15 నుంచి నుంచి బ్రేక్ దర్శనాలు ఉంటాయని చెప్పారు. కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి అనునిత్యం ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు.. ఇక, సెలవు రోజుల్లో ఆ సంఖ్య మరింత భారీగా ఉంటుంది.. వేసవి సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని.. సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా.. సిఫార్సు లేఖలపై శ్రీవారి బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయం తీసుకుంది. అయితే, తిరుమలలో భక్తుల రద్దీ సాదారణంగానే ఉంది.. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల రద్దీ తగ్గిన నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. శ్రీవారి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలను తిరిగి స్వీకరించాలని నిర్ణయించింది. మే 15వ తేదీ నుంచి.

. సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు కేటాయింపు పునః ప్రారంభించనున్నట్టు పేర్కొంది.. మే 1 నుంచి జులై 15 వరకు సిఫారసు లేఖల బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు గతంలో తితిదే ప్రకటించింది.

ప్రజాప్రతినిధులు, తితిదే బోర్డు సభ్యుల సిఫార్సు లేఖలు చెల్లవని వెల్లడించింది. ప్రోటోకాల్ వీఐపీలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు ఉంటాయని చెప్పింది. వేసవి సెలవుల దృష్ట్యా తితిదే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఆ గడువును తగ్గించి మే 15 నుంచి ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్‌తో భారీగా నష్టం

**మెల్లగా వాస్తవాలు అంగీకరిస్తున్న పాక్**

**11మంది సైనికులు చనిపోయారన ఆర్మీ వెల్లడి**

ఇస్లమాబాద్: పహల్గామ్ దాడి తర్వాత భారత్ తీసుకున్న చర్యల కారణంగా పాకిస్తాన్ భారీ నష్టాలను చవిచూసింది. ఆపరేషన్ సిందూర్‌లో, పాకిస్తాన్‌లో పెంచి పోషించిన అనేక మంది భయంకరమైన ఉగ్రవాదులను నాశనం చేశారు. ఆ తర్వాత పాక్ భారత్ పై దాడి చేసింది. భారత్ జరిపిన ప్రతీకార దాడుల్లో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. పాకిస్తాన్ స్వయంగా దీనిని అంగీకరించింది. భారత సైన్యం జరిపిన దాడిలో 11 మంది పాకిస్తాన్ సైనికులు మరణించగా, 78 మంది గాయపడ్డారని పాకిస్తాన్ ఆర్మీ మీడియా విభాగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. పహల్గామ్ దాడి తర్వాత ఉగ్రవాదులను నిర్మూలిస్తామని భారత్ ప్రతిజ్ఞ చేసి ఆపరేషన్ సిందూర్ ప్రారంభించినప్పుడు భారత్, పాకిస్తాన్ మధ్య సైనిక ఘర్షణ జరిగింది. ఈ దాడిలో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. డాన్ వార్తాపత్రిక ప్రకారం, మరణించిన పాకిస్తాన్ ఆర్మీ సైనికులలో నాయక్ అబ్దుల్ రెహ్మాన్, లాన్స్ నాయక్ దిలావర్ ఖాన్, లాన్స్ నాయక్ ఇక్రముల్లా, నాయక్ వకార్ ఖలీద్, సిపాయి ముహమ్మద్ ఆదిల్ అక్బర్, సిపాయి నిసార్ ఉన్నారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్‌లోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసింది. వైమానిక దాడిలో అనేక ఉగ్రవాద శిబిరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు, ఆపరేషన్ సింధూర్‌పై పాకిస్తాన్ ప్రభుత్వం, పాకిస్తాన రాజకీయ నేతలు తప్పుడు కథనాలను చెబుతూనే వస్తున్నారు. ఈ యుద్ధంలో పాకిస్తాన్ విజయం సాధించిందంటూ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పాడు. మరోవైపు, పాక్ వ్యాప్తంగా విక్టరీ ర్యాలీలు తీస్తున్నారు. ఈ ర్యాలీల్లో మాజీ క్రికెటర్ అఫ్రిదితో పాటు- పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ ఓ వైపు క్లియర్‌గా శాటిలైట్ చిత్రాలతో పాకిస్తాన్‌కి జరిగిన నష్టాన్ని చూపిస్తుంటే, మరోవైపు తమకు ఏం కాలేదు, భారత్ తీవ్రంగా నష్టపోయిందని ఒక ఫేక్ ప్రచారాన్ని పాకిస్తాన్ చేస్తోంది. ఇదెలా ఉంటే, తాజాగా పాకిస్తాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ మాట్లాడుతూ.. భారత్ తమ 11 వైమానిక స్థావరాలపై క్షిపణి దాడి చేసినట్లు- అంగీకరించారు. భారతదేశంతో జరిగిన ఘర్షణల్లో పాకిస్తాన్ విమానాలు దెబ్బతిన్నట్లు- చెప్పాడు. పాకిస్తాన్ జెట్‌ని భారత్ కూల్చినట్లు స్పష్టమైన ఆధారాలతో వెల్లడించింది. అయితే, ఇషాక్ దార్ మాత్రం తమ జెట్ స్వల్పంగా దెబ్బతిన్నట్లు- అంగీకరించారు. భారత పైలట్ ఎవరూ కూడా పాకిస్తాన్ వద్ద లేరని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని చాలా కీలమైన ఎయిర్ బేస్‌లపై భారత్ తీవ్రంగా విరుచుకుపడింది. శనివారం తెల్లవారుజామున రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌తో సహా సర్గోదా, రఫికీ, జకోబాబాద్, స్కర్దు వంటి ఎయిర్ బేస్‌లపై విరుకు పడింది. మొత్తంగా భారత్ పాక్‌కి చెందిన 11 వైమానిక స్థావరాలను దెబ్బతీసింది. ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైన తర్వాత 35-40 మంది పాకిస్తాన్ సైనిక సిబ్బంది మరణించినట్లు- భారత డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.

# రక్తదానం మానవత్వానికి మరో రూపం..

**రక్తదానంపై యువతలో చైన్యం రావాలి..**

**సమాజంలో ఉన్న అపోహలను తొలగిద్దాం**

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**



**విజయవాడ:** రక్తదానం మానవత్వానికి మరో రూపమని ప్రాణాపాయి స్థితిలో ఉన్నవారికి సకాలంలో రక్తం అందించడం ప్రాణాలను కాపాడడం మరో జన్మనివ్వడమేనని, రక్తదానం చేయడంవల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని సమాజంలో ఉన్న అపోహలను తొలగించి రక్తదానానికి ముందుకు వచ్చేలా యువతను ప్రొత్సహించడం అభినందనీయమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. స్థానిక సూర్యరావు పేట నక్కలరోడ్డులోని శ్రీధర్ కోచింగ్ సెంటర్ నందు మంగళవారం నిర్వహించిన మోగా రక్తదానం శిభిరాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రక్తదానం చేయడం మానవత్వానికి మరో రూపంగా భావించాలన్నారు. ప్రాణాపాయి స్థితిలో ఉన్నప్పుడు సకాలంలో రక్తం లభించకపోవడం వలన ఎంతో మంది ప్రాణాలను కోల్పోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. కార్ల్ ల్యాండ్ స్టీనర్ అనే ఒక మానవతావాది రక్తంలో ఉండే గ్రూపులను వర్గీకరించి ఉండకపోతే ప్రపంచంలో ఇప్పటికీ రక్తమార్పిడి కారణంగా మరణాలు సంభవించేవన్నారు. రాష్ట్రంలో అనేక మంది రక్త హీనతతో భాదపడుతున్నారని సుమారు 6 వేల మందికి పైగా తలసీమియా వ్యాధికి గురి కావడం జరిగిందని వీరి ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం రక్త మార్పిండి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రక్తదానం అనేది ప్రాణదానం లాంటిద అన్నారు. ప్రమాదానికి గురి అయినప్పుడు, అత్యవసర శస్త్ర చికిత్సల సమయంలో రక్త అవసరం వుంటు-ందన్నారు. రక్తాన్ని దానం మాత్రమే చేయవచ్చునని ఉత్పత్తి చేయలేమన్నారు. రక్త అవసరమయ్యే జీవితాలకు రక్తదాతలే ప్రాణదాతలన్నారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు వరకు రక్తదానం చేయవచ్చునని, జీవిత కాలంలో ఒక వ్యక్తి దాదాపు 168 సార్లు రక్తాన్ని దానం చేయవచ్చునన్నారు. రక్తదానంతో నీరసించి పోతామనే అపోహను తొలగించి రక్తదానం చేసిన ప్రతీ సారి ఆరోగ్యవంతమైన కొత్త రక్తాన్ని పొందగలుగుతామనే విషయాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లి రక్తదానం వైపు మొగ్గు చూపేలా కృషి చేయాలన్నారు. కొత్త యువత కూడా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాలలో పాల్గొనేలా స్ఫూర్తిని నింపాల్సిన అవసరం ఉందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో పోటీ- పరీక్షలకు యువతను సన్నద్దులను చేయడంతో పాటు- సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మోగా రక్తదానం శిభిరాలను ఏర్పాటు- చేసిన శ్రీధర్ కోచింగ్ సెంటర్ నిర్వహులను అభినందిస్తున్నానన్నారు. దేశ ప్రగతిలో యువత పాత్ర కీలకమన్నారు. యువతలో మెదోశక్తిని పెంపొందించి వారిని అన్ని రంగాలలో అగ్రగామిగా నిల్వాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు- మెరుగైన ఉపాధి అవకాశాలను చర్యలు తీసుకుంటు-ందని వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో శ్రీధర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్లు కొమ్మూరి శ్రీధర్, సీతారామిరెడ్డి, డా. మధన్ మోహన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం కేసులో మరో కీలక పరిణామం

**మైసూరులో బాలాజీ గోవిందప్ప అరెస్ట్**

**విజయవాడకు తరలించిన సిట్ అధికారులు**

విజయవాడ: ఏపీ లిక్కర్ స్కాం కేసులో మరొకరు అరెస్టు అయ్యారు. కీలక నిందితుడు బాలాజీ గోవిందప్పను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో మైసూరులో మంగళవారం ఉదయం గోవిందప్పను అరెస్ట్ చేసి.. విజయవాడకు తీసుకొస్తున్నారు. భారతీ సిమెంట్స్‌లో గోవిందప్ప డైరెక్టర్‌గా ఉన్నారు. లిక్కర్ స్కాం కేసులో అయన ఏ33గా ఉన్నారు. గోవిందప్ప ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది. సుప్రీం కోర్టులో పిటిషన్ విచారణ దశలో ఉంది. ఏపీ లిక్కర్ స్కాం కేసులో విచారణకు హాజరుకావాలంటూ బాలాజీ గోవిందప్పతో పాటు- సీఎంవో మాజీ కార్యదర్శి ధనుంజయ రెడ్డి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డికి 3 రోజుల క్రితం సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. విజయవాడ కమిషనరేట్‌లోని సిట్ కార్యాలయంలో గత ఆదివారం ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని ముగ్గురిని ఆదేశించారు. అయితే వీరు ఆ నోటీసులను బేఖాతరు చేస్తూ.. విచారణకు డుమ్మా కొట్టారు. గోవిందప్ప మైసూరులో ఉన్నాడన్న పక్కా సమాచారంతో.. సిట్ అధికారులు అక్కడికి వెళ్లి ఈరోజు అరెస్ట్ చేశారు. గోవిందప్ప అరెస్టుతో లిక్కర్ కేసులో అరెస్టుల సంఖ్య ఐదుకి చేరింది. ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏ 31గా ధనుంజయ రెడ్డి, ఏ 32 కృష్ణ మోహన్ రెడ్డి, ఏ 33 గోవిందప్ప బాలాజీలను సిట్ అధికారులు చేర్చారు. ఇటీవల అరెస్ట్ అయిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చాణక్య రిమాండ్ రిపోర్ట్‌లో కూడా ఈ ముగ్గురు పేర్లను సిట్ అధికారులు ప్రస్తావించారు. ఈ ముగ్గురి ఆదేశాల మేరకు అప్పట్లో డబ్బులు వసూలు చేశామని, ఈ డబ్బులు వాళ్ల వద్దకు చేరాయని విచారణలో నిందితులు

పేర్కొన్నారు. ఈ రిమాండ్ రిపోర్టు ఆధారంగానే వాళ్ల పేర్లు చేర్చినట్లు- మెమోలో సెట్ అధికారులు పేర్కొన్నారు. కాగా వైఎస్ జగన్‌కు బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అత్యంత సన్నిహితులు. మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి ముడుపులు వసూలు చేయడం, ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పలతో పాటు- ధనుంజయరెడ్డి పాత్ర కీలకం. ముడుపులుగా ఎంత మొత్తం చెల్లించాలనేదానిపై ఈ ముగ్గురూ తరచూ హైదరాబాద్, తాడేపల్లిలో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో సమావేశమయ్యేవారని సిట్ అధికారులు ఇప్పటికే నిర్ధారించారు.

# బాలల సంరక్షణలో అలసత్వం తగదు

**దత్తతలను చట్టబద్ధంగానే చేపట్టాలి**

**బాలల పరిరక్షణ హక్కుల కమిషన్ సభ్యురాలు**



**విజయవాడ:** బాలల పరిరక్షణ కార్యక్రమలలో బాలల సంరక్షణ కేంద్రాలు అలసత్వం వహిస్తే సహించేదిలేదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల పరిరక్షణ హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అమలుచేస్తున్న మిషన్ వాత్సల్య మరియు మిషన్ శక్తి స్కీమ్ లపై ప్రాజెక్ట్ డైరెక్టర్ డి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ పిల్లల దత్తత లీగల్ గా జరగాలి. బాల్య వివాహాలు నిషేదించటంలో సంబంధిత అధికారులను భాగ్యస్వాములను చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించలని సూచించారు. లైంగిక బాధితులకు పరిహారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు మరియు ఎయిడ్స్ వ్యాధిగ్రాస్తుల పిల్లలకు మిషన్ వాత్సల్య గైడెన్స్ ఆధారంగా ఆర్థిక సహాయం అందించాలని పేర్కొన్నారు. లైసెన్స్ అర్హత కలిగిన బాలల సంరక్షణ కేంద్రాలు మాత్రమే నడపాలని డీపీవో ను ఆదేశించారు. రిజిస్టర్లు, డాకుమెంటేషన్, రికార్డులు భద్రపర్చుకోవాలని సూచించారు. వన్ స్టాప్ సెంటర్ 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బాలల సంరక్షణ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఐ సి పి, ఎస్ ఐ ఆర్, కేస్ స్టడీ రిపోర్టులు చేయాలని డీసీపీయు సిబ్బందిని ఆదేశించారు. రిస్క్యూ చేసిన బాలలకు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ- ఆర్డలు తప్పనిసరిగా ఉండాలిని సూచించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి శ్రీ రాజేశ్వరరావు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమం లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ- ఛైర్పర్సన్ సువార్త, రవి భార్గవ్,డీపీఓ జ్యోతి, సీడీపీఓ లు మంగమ్మ, జోష్న, పుష్పలత, సత్యవతి, కృష్ణ కుమారి, లక్ష్మి భార్గవి, డీసీపీయు, ఓ ఎస్ సి, రైల్వే చైల్డ్ హెల్ప్ లైన్, శిశు గృహ, బాల సదన్, బాలల సంరక్షణ కేంద్రాల సిబ్బంది తదితరుల హాజరయ్యారు.

# చట్టాన్ని ఉల్లంఘించిన మేయర్

## సురేశ్ బాబుపై విచారణకు ఆదేశం



కడప: కుటుంబ సభ్యులకు కాంట్రాక్ట్ పనులు అప్పగించి మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించాడని కడప మేయర్ సురేష్ బాబుపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. మేయర్ కుటుంబ సభ్యులకు చెందిన వర్ధిని కన్స్ట్రక్షన్స్ కంపెనీకి కాంట్రాక్టు పనులు అప్పగించిన అంశంపై కడప ఎమ్మెల్యే మాధవి ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ప్రజా ప్రతినిధిగా మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించారని ఆమె ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించిన అంశంలో నీపై ఎందుకు అనర్హత వేటు వేయకూడదో సమాధానం చెప్పాలంటూ మార్చి 28న కడప మేయర్ సురేష్ బాబుకు ప్రభుత్వం షోకాజ్ నోటీస్ జారీ చేసింది. అయితే మేయర్ ఆ నోటీస్ పై హైకోర్టును ఆశ్రయించారు. రెండుసార్లు గడువు పెంచిన కోర్ట్ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎదుట హాజరై సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు మేయర్ సురేష్ బాబు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎదుట హాజరు కానున్నారు. సురేష్ బాబు

సంజాయిషీపై ప్రభుత్వం సంతృప్తి చెందకపోతే.. ఆయనపై అనర్హత వేసే అవకాశం ఉంది.

# కుడితిలో పడ్డ ఎలుకలా పాక్ పరిస్థితి

**సైన్యానికి, ఉగ్రవాదులకు తలొగ్గే దుస్థితి**

**బలూచీ ఉద్యమం మరింత ఉధృతంతో భయం**

న్యూఢిల్లీ: పాక్ పరిస్థితి ఇప్పుడు కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది. భారత్ ప్రతిదాడితో ఇక ముమ్ముందు సాహసం చేసే పరిస్థితి లేకుండా చేసుకుంది. ఉగ్రవాదులకు తర్ఫీదు ఇవ్వడం, ఉసిగొల్పడం ద్వారా భారీ మూల్యం చెల్లించుకుంది. ఇకపోతే పాకిస్థాన్‌లో ప్రజా ప్రభుత్వం కంటే మిలటరీనే శక్తిమంతమైనది. సైన్యాన్ని ధిక్కరించి పాక్ ప్రధానమంత్రులు పదవిలో కొనసాగలేరని గతంలో అనేకమార్లు రుజువయ్యింది. గతంలో ఎంతో మంది సైన్యాధ్యక్షులు ప్రధానమంత్రులను తొలగించి పాలనా పగ్గాలు చేపట్టారు. అదే సమయంలో ఉగ్రవాద సంస్థలను కాదని స్వతంత్రంగా వ్యవహరించే పరిస్థితి సైన్యానికి కూడా లేదు. సైన్యాన్ని ఉగ్రవాదులు తమ అదుపులో పెట్టుకోగా, ప్రభుత్వాలను సైన్యం తన అదుపులో పెట్టుకుంటోంది. భారత్ ఉగ్రవాదులను మట్టుపెడితే వారికి పాక్ సైన్యం నివాళి అర్పించిందంటేనే ఎంతగా వారు దుస్థితిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఉగ్రవాదులను కట్టడి చేయాలనుకునే ప్రభుత్వాలకు మనుగడ ఉండదు. కొన్ని దశాబ్దాలుగా పాకిస్థాన్‌లో ఇదే పరిస్థితి ఉంది. ఫలితంగా పాకిస్థాన్ అన్ని విధాలుగా నష్టపోతోంది. ఆ దేశం ఆర్థికంగా దివాలా అంచున ఉంది. బయటి నుంచి ఆర్థిక సాయం అందని పక్షంలో పాక్ కుప్పకూలిపోతుంది. ఆర్థిక సంక్షోభం ఒకవైపు – అంతర్గత పోరు మరోవైపు ఆ దేశాన్ని కుంగదీస్తున్నప్పటికీ ఉగ్రవాదులు మతపరమైన ఉన్మాదంతో ఊగిపోతున్నారు. మరోవైపు పాకిస్థాన్‌లో దాదాపు 40 శాతం భూ భాగమైన బలూచిస్థాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడాలని కోరుకుంటోంది. ఇందుకోసం బలూచీలు సుదీర్ఘ పోరాటం చేస్తున్నారు. ఈ తరుణంలో భారత్‌తో సయోధ్యకుమించిన మార్గం లేదు. అందుకే కాల్పుల విరమణకు పాక్ ముందుకు వచ్చింది. ఇందులో పాక్ రాయబేరమే ఎక్కువ. దానికి అంతర్జాతీయ మద్దతు కావాలి. రుణం కావాలి. అందుకే ట్రంప్ కాళ్లావేళ్లా పడి రుణం కోసం కాల్పుల విరమణకు సిద్ధపడింది. అయితే ఇది అక్కడి ఉగ్రవాదులకు, సైన్యానికి రుచించకున్నా తప్పని పరిస్థితి.

మన దేశం 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం చేసింది. అప్పుడే పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోయి స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. మనకు 1947లో స్వాతంత్యం÷-ర వచ్చిన తర్వాత రెండుసార్లు పాకిస్థాన్‌తో, ఒకసారి చైనాతో యుద్ధం చేయాల్సి వచ్చింది. 1971 తర్వాత భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతలు ఏర్పడటం, స్వల్ప స్థాయిలో దాడులు చేసుకోవడం మినహా పూర్తి యుద్ధం జరగలేదు. 1971లో జరిగిన యుద్ధం గురించి ఇప్పుడు అరవై ఏళ్ల వయసు ఉన్న వారికి కూడా పూర్తిగా తెలియదు. అయితే ఆనాడు బంగ్లాను కోల్పోయిన పాక్ ఇప్ఉడు మొండగా ముందకు వెళితే బలూచీని కూడా కోల్పోవడం ఖాయం. అందుకే బలూచీని కాపాడుకునే క్రమంలో కాల్పులకు దూరంగా ఉండడానికి కూడా ఓ కారణంగా చూడాలి.

# నాటు తుపాకీ పేలి ముగ్గురికి గాయాలు

ఏలూరు: ఏలూరు జిల్లా కైకలూరు మండలం రామవరంలో నాటు తుపాకీ మందు పేలి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇంట్లో నాటు తుపాకీలో ఉపయోగించే మందు తయారు చేస్తుండగా సామగ్రి పేలింది. ప్రమాదంలో చరణ్, సతీష్, మణి అనే ముగ్గురు వ్యక్తులకు గాయాలు అయ్యాయి. పక్షులను బెదిరించడానికి నాటు తుపాకీ మందు తయారు చేస్తుండగా ఈ ఘటన జరిగినట్లు- తెలుస్తోంది.

# పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**కూలీల ట్రాలీని ఢీకొన్న లారీ..ఐదుగురు దుర్మరణం**

**ఘటనపై మంత్రి లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి**



**గుంటూరు:** పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం వినుకొండ మండలం శివాపురం వద్ద వ్యవసాయ కూలీలతో వెళ్తున్న బొలెరో ట్రాలీ.. లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలిస్తుండగా మరో ఇద్దరు చనిపోయారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నుంచి వ్యవసాయ కూలీలను వినుకొండకు తీసుకొస్తుండగా ప్రమాదం జరిగింది. మృతులంతా ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం గడ్డమీదపల్లికి చెందిన వ్యవసాయ కూలీలుగా పోలీసులు గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన గ్రామస్తులు, స్థానికులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ఈ ప్రమాదం మంగళవారం ఉదయం జరిగింది. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయక చర్యలు చేపట్టారు. మృతులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాద చాయలు అలుముకున్నాయి. కూలీల కుటుంబాలు కడు పేదరికంతో బాధపడుతున్నాయి.

రెక్కాడితే డొక్కాడని పరిస్థితి వారిది. కుటుంబ సభ్యులు మృతిచెందడంతో ఆయా కుటుంబాలు తీవ్రశోకంలో మునిగిపోయాయి. మృతదేహా లను పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని లోకేశ్ హామీ ఇచ్చారు.

# కాల్పుల విరమణపై విమర్శలు తగవు !

యుద్దాన్ని అర్థాంతరంగా అపారు. అమెరికా పెత్తనమేంటి..? ఎవరిని అడిగి కాల్పులు ఆపారు.. ఎందుకు పాక్‌పై పూర్తిస్థాయి దాడికి పూనుకోలేదు. పాక్ జుట్టు చేతికి అందే సమయంలో మోడీ లొంగిపోయారు. ఇలా రకరకాల ప్రశ్నలు ఇప్పుడు మోడీ లక్ష్యంగా సంధిస్తున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ వారు ఓ అడుగు ముందుకు వేసి ఆనాడు ఇందిరా గాంధీ ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గలేదని, నాటి ఆమె ప్రసంగాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. నిజానికి మోడీ అమెరికా లేదా,పాక్‌కు తలొగ్గారని ఎవరైనా అనుకుంటే భ్రమే అవుతుంది. ఎందుకంటే ఆయన ప్రసంగం విన్నవారు ఈ భ్రమల నుంచి బయటపడాలి. మోడీ ఎక్కడా రాజీపడలేదు. అలాగే పాకిస్థాన్‌కు గతంలో కన్నా గట్టి దెబ్బ కొట్టారు. అంతే కాకుండా కాచుకో అని హెచ్చరించారు. తోక ఝాడిస్తే పాక్ మసవుతుందని నిరూపించారు. ఉగ్రవాదులను ఉసిగొల్పితే నేరుగా పాక్‌పై దాడి చేస్తామని హెచ్చరించారు. ఇక ఇందిర విషయానికి వస్తే..1971లో బంగ్లాదేశ్ విముక్తితో బాగుపడ్డది బంగ్లా తప్ప భారత్ కాదు. కొత్తగా దేశం అవతరించింది. అదికూడా మనకు పక్కలో బల్లెంలా తయారయ్యిందని ఇటీవలి ఘటనలు రుజువు చేస్తున్నాయి. అక్కడా హిందువులను ఊచకోత కోశారు. కనీస కృతజ్ఞత లేకుండా బంగ్లాదేశం నేతలు వ్యవహరిస్తున్నారు. ఇకపోతే ఆనాటి యుద్ధం లో 93వేల మంది పాక్ సైనికులు పట్టుబడితే ఉదారంగా వదిలేశారు. ఆనాడే పట్టుబట్టి పివోకెను స్వాధీన పరచుకునే అవకాశం ఉన్నా వదిలిపెట్టారు. ఇదీ ఇందిరాగాంధీ నిర్వాకం. ఆనాడు గట్టిగా బుద్ధి చెబితే ఇప్పుడు భారత్‌కు ఉగ్రవాదుల సమస్యలు వచ్చేవి కావు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకుంటే మంచిది. అన్నింటికన్నా ముఖ్య విషయమేంటంటే ఆపరేషన్ సింధూర్ కేవలం ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు మాత్రమే ఉద్దేశించినది. ఈ క్రమంలో పాక్ కాల్పులకు తెగబడగా మన సైనిక దళాలు మరో అడుగు ముందుకు వేసి పాక్‌ను చావుదెబ్బ కొట్టాయి. మరో వందేళ్లయినా కోలకుకోకుండా సర్వనాశనం చేశాయి. పహల్గాంలో ఉగ్రమూకలు కర్కశంగా దాడి చేసి 26 మందిని హతమార్చిన తర్వాత రగిలిపోయిన ప్రధాని పాకిస్థాన్‌పై దాడికి త్రివిధ దళాలను సిద్ధంచేసి ప్రతిదాడులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి మోడీ తీసుకున్న నిర్ణయాలను ప్రపంచంతో పాటు దేశం కూడా శ్లాఘిస్తోంది. ఇంటా బయటా ఆయన ప్రతిష్ఠ అమాంతంగా పెరిగింది. పహల్గాంలో యాత్రికుల మతం తెలుసుకొని మరీ పురుషులను మాత్రమే చంపి మన మహిళల పసుపు కుంకుమలను ఉగ్రవాదులు చెరిపేయడంతో దేశ ప్రజలందరిలోనూ ప్రతీకారేచ్ఛ రగిలిపోయింది. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాల్సిందేనని దేశ ప్రజలంతా నినదించారు. దీంతో ఇదే అదనుగా భావించిన ప్రధానమంత్రి... పాక్‌పై ప్రారంభించిన ప్రతిదాడులకు 'ఆపరేషన్ సిందూర్' అని వ్యూహాత్మకంగా నామకరణం చేశారు. ఏ మహిళల నుదుటిపై సిందూరం తుడిచివేయబడిందో అదే సిందూరం పేరిట ఆపరేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేసే బాధ్యతను ఇద్దరు మహిళా సైనికాధికారులకు అప్పగించారు. ప్రధాని మోదీ చతురతకు ఇది నిదర్శనంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో లక్ష్యం నెరవేరింది. పాక్ గడ్డపై 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. తరవాత పాక్ దీనికి కట్టుబడి అభినందించకుండా ఉగ్రవాదులకు అండగా నిలిచింది. అకారణంగా భారత్‌పై కాల్పులకు తెగబడింది. దీంతో భారత్ ధీటుగా సమాధానం ఇవ్వండంతో చివరకు దానికి చావుదెబ్బ తప్పలేదు. ఎయిర్‌బేస్‌లు దెబ్బతిన్నాయి. అణుస్థావరంపై దాడి జరిగింది. చివరకు కోలుకోలేని స్థితిలో కాళ్లబేరానికి వచ్చింది. మనం నేరుగా చెబితే ఒప్పుకోమన్న భయంతో అమెరికాను వేడుకుంది. అమెరికా ద్వారా పాకిస్థాన్ రాయబారాలు


నడిపి కాల్పుల విరమణకు ఒప్పించింది. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి అనూహ్య రీతిలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది. ఇది ఒకరకంగా శుభ పరిణామంగా చూడాలి. ఎందుకంటే ఆపరేషన్ సింధూర్ ముగియలేదని మోడీ తేల్చారు. సైన్యం కూడా తేల్చింది. ఏమాత్రం అల్లరి జరిగినా ఈసారి దాడికి రెడీగా ఉంటామని, సింధూర్ ముగియలేదని తేల్చి చెప్పాం. ఉగ్రవాదాన్ని, చర్చలను ఒకేగాటిన కట్టలేమని చెప్పారు. నీళ్లను రక్తాన్ని కలిపి పారించలేమన్నారు. పివోకె, ఉగ్రవాదంపైనే తదుపరి చర్చలని కూడా మోడీ తేల్చారు. ఇవి గ్రహించకుండా పాక్పై కాల్పుల విరమణ గురించి విమర్శలు చేసేవారు గతాన్ని, ప్రస్తుతాన్ని గమనించి మాట్లాడితే మంచిది. ఇకపోతే పాక్ ఉగ్రవాదులు మత ప్రాతిపదికన మారణహోమం సృష్టించడం ద్వారా మన దేశంలో హిందువులను సంఘటితం చేశారు. ఫలితంగా ప్రధాని మోదీ అత్యంత శక్తిమంతమైన నేతగా అవతరించారు. మాకు మోదీ ఉన్నారన్న ధీమాలో ఇప్పుడు దేశ ప్రజలు ఉన్నారు. పాకిస్థాన్ గడ్డపై తిష్ఠవేసిన దాదాపు వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టగలగడం మన దేశం సాధించిన విజయం. గతంలో పాకిస్థాన్‌పై మన దేశం రెండు పర్యాయాలు యుద్ధం చేయవలసి వచ్చింది. ఈ రెండు సందర్భాలలోనూ భారత దేశానిదే పైచేయి అయింది. కానీ ఇప్పుడు ఉన్నంతగా ఆనాడు పరిస్థితులు అనుకూలించలేదు. ఆనాడే పివోకేను ఇస్తేనే సైనికులను వదులుతామని ఇందిర చెప్పి వుంటే సమస్య ఇంతదాకా వచ్చేది కాదు. భారత్‌తో నేరుగా తలపడి నెగ్గే పరిస్థితి లేనందున ఉగ్ర మూకల ద్వారా మన దేశంలో అలజడులు సృష్టించే ప్రయత్నం పాకిస్థాన్ చేస్తోంది. ఈ క్రమంలో పాక్‌లో తిష్ఠ వేసిన ఉగ్రవాదులు మరింత శక్తిమంతులుగా మారారు. పాకిస్థాన్ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ ద్వారా ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నారు. ఫలితంగా పాక్ మిలటరీకి, ఉగ్రవాద సంస్థలకు మధ్య విడదీయరాని బంధం ఏర్పడింది. తాము శత్రు దేశంగా పరిగణించే భారత్‌ను ఏదో చేయాలన్న దుగ్ధతో పాకిస్థాన్ తన తల కొరివిని తానే పెట్టుకుంటోంది. ఈ క్రమంలో ఇప్పుడు పహల్గామ్ దాడి తరవాత ఇక పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి దూకుడుగా భారత్‌పై దాడికి దిగే ఛాన్స్ తక్కువ. భారత్ అమ్ముల పొది ఏమిటో పాక్‌కు తెలిసి వచ్చింది. మళ్లీ ఇలాంటి ప్రయత్నం చేస్తే పాక్ ముక్కచెక్కలు కాక తప్పదు. అందుకు మోడీ వ్యూహంతోనే ఉంటారు. భారత రక్షణ దళాలు కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సిద్దంగా ఉన్నాయి.



# ఎన్టీఆర్ -నీల్ సినిమాలో శ్రద్ధా కపూర్



పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో చేస్తున్న మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. మొన్నటి దాకా కర్ణాటకలో ఓ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఫారిన్ టూర్ లో బిజీగా ఉన్నాడు. కాగా ఈ మూవీలో హీరోయిన్ గురించి ఎప్పుడూ ఏదో ఒక న్యూస్ వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే రుక్మిణీ వసంత్ నటిస్తుందనే టాక్ ఎక్కువగా వచ్చింది. ఆమె పేరుపై ఇంకా కన్ఫర్మేషన్ రాలేదు. ఈ క్రమంలోనే మరో స్టార్ హీరోయిన్ ను ఇందులోని సెకండ్ హాఫ్ కోసం తీసుకుంటున్నారంట. సెకండ్ హాఫ్ లో కీలక పాత్ర కోసం ఆమెను తీసుకుంటున్నట్టు- తెలుస్తోంది. ఆమె ఎవరో కాదు బాలీవుడ్ బడా హీరోయిన్ శ్రద్ధా కపూర్. ఆమెకు ఇప్పటికే ప్రశాంత్ నీల్ స్టోరీ గురించి చెప్పగా దాదాపు ఓకే చెప్పేసిందంట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రాబోతున్నట్టు తెలుస్తోంది. శ్రద్ధా కపూర్ కు అటు- బాలీవుడ్ తో పాటు- ఇటు- సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమెను ఇందులో తీసుకుంటే బిజినెస్ పరంగా కూడా కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రద్ధా కపూర్ మొన్ననే స్త్రీ-÷-ర2 సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ పాన్ ఇండియా సినిమాలో ఆమె నటిస్తే మూవీకి మంచి క్రేజ్ పెరుగుతుందని.. హిందీ మార్కెట్ లో ఇది బాగా కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్టు- చెబుతున్నారు.



# నందమూరి కుటుంబంలో మరో తారకరామా రావు

నందమూరి హరికృష్ణ మనవడు, జానకీరామ్ కుమారుడు నందమూరి తారక రామారావు హీరోగా పరిచయమవుతున్న విషయం తెలిసిందే. నందమూరి వంశం నాలుగో తరం వారసుడిగా తారక్ ఎంట్రీ- ఇవ్వబోతున్నాడు. ప్రముఖ దర్శకుడు వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు నారా భువనేశ్వరి, దగ్గుబాటి పురందేశ్వరి, గారపాటి లోకేశ్వరి తదితరులు హాజరయ్యారు. నారా భువనేశ్వరి హీరో హీరోయిన్లపై క్లాప్ కొట్టి వారిని అభినందించారు. అయితే ఈ మూవీ ప్రారంభమైన సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా తారక రామారావుకు శుభాకాంక్షలు తెలిపారు. తారక రామారావు ఇండస్ట్రీలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఎన్టీఆర్ గొప్ప విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మూవీ ప్రారంభోత్సవం అనంతరం హీరో తారక రామారావు మాట్లాడుతూ, మా ముత్తాత ఎన్టీఆర్, మా తాత హరికృష్ణ, మా నాన్న జానకీరామ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతోనే ఉంటాయని నమ్ముతున్నాను. ఈ రోజు నా కుటుంబ సభ్యులందరూ నన్ను ప్రోత్సహించడానికి ఇక్కడికి రావడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ప్రేక్షకుల ప్రేమాభిమానాలే నన్ను ముందుకు నడిపిస్తాయని నమ్ముతున్నాను. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచి మీడియా ఎంతో సహకరించింది. వారందరికీ కృతజ్ఞతలని అన్నారు.

# మదర్స్ డే రోజు ఆమెకు ప్రత్యేకం



కవలలకు జన్మనిచ్చిన హాలీవుడ్ నటి అంబర్ హర్డ్ హాలీవుడ్ యాక్టర్ అంబర్ హర్డ్ 2025 మదర్స్ డే సందర్భంగా కవల పిల్లలకు జన్మనిచ్చింది. కుమార్తె అగ్నెస్, కుమారుడు ఓషన్‌లకు జన్మనిచ్చినట్లు- పిల్లల పాదాల ఫోటోను షేర్ చేస్తూ..తన ఇన్‌స్టాగ్రామ్ లో ఈ శుభవార్తను తెలిపింది. 2025 మదర్స్ డే నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎన్నో ఏళ్లుగా నేను నా కుటుంబం కంటున్న కలలు ఈ ఏడాది పూర్తయినందుకు, మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. ఈ రోజు నేను అధికారికంగా మా 'హర్డ్ గ్యాంగ్'లోకి కవలలను ఆహ్వానిస్తున్నాను. నా కుమార్తె అగ్నెస్ నా కుమారుడు ఓషన్ నా చేతులను నిండుగా ఉంచారు. నాలుగేళ్ల క్రితం నా మొదటి పాప ఊనాగ్‌కు జన్మనిచ్చినప్పుడు, నా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. ఎక్కువ ఆనందంతో పొంగిపోవడం సాధ్యం కాలేదు. కానీ ఇప్పుడు నేను మూడు రెట్లు- ఎక్కువ ఆనందంతో ఉన్నాను. నా సొంతంగా నా ఇష్టానుసారం, నా సంతానోత్పత్తి సవాళ్లను అధిగమించి, తల్లి కావడం నా జీవితంలో అత్యంత అద్భుతమైన అనుభవం.



# నాగార్జునతో ఛాన్స్ మిస్ చేసుకున్న కాజల్

టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న నటీమణులలో కాజల్ అగర్వాల్ ఒకరు. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలతో, అద్భుతమైన విజయాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా ఇతర భాషల్లోను దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. తన నటన అందంతో ఇండియా వ్యాప్తంగా మంచి క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇక పోతే కాజల్ కేవలం హీరోయిన్ పాత్రలు మాత్రమే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. అయితే తాజాగా ఈ అమ్మడు, నాగార్జునకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి వైరల్ అవుతుంది..టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలలో ఒకరైనా నాగార్జున ఇంకా కాజల్ కాంబోలో ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. కానీ వీరిద్దరి కాంబోలో రెండు సినిమాలు మిస్ అయినట్లు- తెలుస్తోంది. నాగార్జున నటించిన 'రగడ' అనే మూవీ చూసే ఉంటారు. ఇందులో అనుష్క, ప్రియమణి హీరోయిన్లుగా నటించారు. అయితే మొదట ఈ మూవీలోని ప్రియమణి పాత్రకు కాజల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల ఆమెను కాకుండా ప్రియమణిని తీసుకున్నారట. ఇక నాగార్జున హీరోగా రూపొందిన 'ది ఘోస్ట్' మూవీ లో కూడా మొదట కాజల్‌ను హీరోయిన్ గా అనుకున్నారట. కానీ అది కుదరకపోవడంతో ఆ సినిమాలో సోనాల్ చౌహాన్ ను హీరోయిన్‌గా తీసుకున్నారు. ఇలా రెండు సార్లు నాగార్జున తో నటించే అవకాశాన్ని కాజల్ మిస్ అయినట్లు- తెలుస్తోంది.





# పాన్ ఇండియా పేరుతో వంచన

అనురాగ్ కశ్యప్ సంచలన వ్యాఖ్యలుతన వ్యాఖ్యలతో కొత్త వివాదానికి అనురాగ్ కశ్యప్ తెరలేపాడు. ఇటీవల వస్తున్న పాన్ ఇండియా చిత్రాలు అనేవి ఒక పెద్ద స్కాం అని విమర్శించాడు. పాన్-ఇండియా సినిమాలకు కేటాయిస్తున్న భారీ బడ్జెట్‌లు, వాటి నిర్మాణానికి తీసుకుంటున్న ఎక్కువ సమయం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మంచి కథలు చెప్పడం కంటే కేవలం పెద్ద సెట్‌ల కోసమే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారని ఆయన విమర్శించారు. 'ఉరి: ది సర్జికల్ ÷-టస్రైక్', 'బాహుబలి', 'కేజీఎఫ్' వంటి విజయవంతమైన చిత్రాల పద్ధతినే ఇప్పుడు చాలా పాన్ ఇండియన్ సినిమాలు అనుసరిస్తున్నాయని కశ్యప్ అన్నారు. ఈ ట్రెండ్ కొత్త ఆలోచనలకు అడ్డుపడుతోందని, కథను చెప్పే విధానం యొక్క నాణ్యతను తగ్గిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.

పెద్ద స్థాయిలో వినోదం అందించడం కంటే బలమైన కథాంశాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. చాలా సినిమాలు మంచి కథల వల్లే విజయం సాధించాయని, కేవలం 'పాన్-ఇండియా' అనే పేరు వల్ల కాదని ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని పాన్-ఇండియా చిత్రాల విజయాన్ని ఆయన అంగీకరించారు. ముఖ్యంగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఆర్ఆర్ఆర్' సినిమాను ఆయన మెచ్చుకున్నారు. అలాగే, 'స్త్రీ'వంటి సినిమాలు విడుదలయ్యే ముందు పాన్-ఇండియా చిత్రాలుగా గుర్తింపు పొందకపోయినా గొప్ప విజయాన్ని సాధించాయని ఆయన పేర్కొన్నారు. పెద్ద బడ్జెట్‌తో నిర్మిస్తున్న పాన్-ఇండియా సినిమాలలో కేవలం 1శాతం మాత్రమే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంటున్నాయని కశ్యప్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువ కలెక్షన్ల కోసం ఎక్కువ సినిమాలు తీయడం వల్ల సినిమా నిర్మాణ నాణ్యత దెబ్బతింటోందని ఆయన అభిప్రాయపడ్డారు.

# బెంజ్ సినిమాలో ప్రియామోహన్

లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ నుండి ఇప్పటి వరకు త్రీ మూవీస్ వచ్చాయి. ఖైదీ, విక్రమ్, లియో ఈ మూడింటికీ లోకేశ్ కనగరాజే దర్శకుడు. కథలన్నీ ఆయనవే. కానీ ఫోర్త్ ఇన్‌స్టాల్ మెంట్ మూవీ బెంజ్‌లో కొత్త దర్శకుడికి ఛాన్స్ ఇచ్చాడు లోకీ. రోమియో అండ్ సుల్తాన్ ఫేం బక్కియరాజ్ కన్నన్‌కు బెంజ్‌ను డీల్ చేసే బాధ్యతలు అప్పగించాడు. రాఘవ లారెన్స్ హీరోగా వస్తోన్న ఈ ప్రాజెక్టుకు లోకీ స్టోరీ ఇవ్వడంతో పాటు-.. ప్రజెంటర్‌గా వ్యవహరిస్తున్నాడు. బెంజ్ ఎనౌన్స్ చేసి సిక్స్ మంత్స్ దాటింది. కానీ కూలీ ప్రాజెక్టులో బిజీగా ఉన్న నేపథ్యంలో లోకేష్ కనకరాజ్ బెంజ్ కథకు మెరుగులు దిద్దలేదని తెలుస్తోంది. ఇక ఇప్పుడు అన్నీసెట్ అవడంతో బెంజ్ ను స్టార్ట్ చేసాడు. తాజా అప్డేట్ ప్రకారం నేడు ఈ సినిమాను అధికారకంగా స్టార్ట్ చేసారు. చెన్నై లో షూటింగ్ మొదలు పెట్టారు. బెంజ్‌లో లారెన్స్‌తో పాటు- సీనియర్ హీరో మాధవన్, అలాగే మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ మెయిన్ లీడ్స్‌గా కనిపించబోతున్నారు. కోలీవుడ్ భామ ప్రియా మోహన్ హీరోయిన్‌గా నటించబోతుంది. బెంజ్ అవుట్ పుట్ మరింత వయెలెంట్‌గా కథ నేపథ్యంలో రానుంది. ఇక ఈ సినిమాకు తమిళ్ నయా మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ బాణీలు సమకూరుస్తున్నారు. దీని తర్వాత ఖైదీ2ని పట్టాలెక్కించనున్నాడు లోకీ. మరీ బెంజ్ కోసం రోలక్స్ తరహా రోల్ రీ క్రియేట్ చేశాడో, కొత్త క్యారెక్టర్ డిజైన్ చేశాడో చూడాలి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,